
మనసులో మాట
KANCHARLA
నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | ఏలూరు
ఆదివారం 19 ఏప్రిల్ 2026 పేజీలు : 16

# నిడదవోలు అభివృద్ధికి సహకరించండి



- నిడదవోలు ప్రగతి పథం.. 21 నెలల్లో రూ. 500 కోట్ల పనులు
- కూటమి పాలనలో 'సూపర్ సిక్స్ పథకాలు సూపర్ డూపర్ హిట్'
- మంత్రి దుర్గేష్ నాయకత్వానికి సీఎం చంద్రబాబు నాయుడు కితాబు.. 'నిడదవోలు అభివృద్ధి అద్భుతం' అని ప్రశంస
- గత ప్రభుత్వ వైఫల్యాలను చెరి పేసిన కూటమి ప్రభుత్వం : మంత్రి కందుల దుర్గేష్



**నిడదవోలు (మనసులో మాట)ఏప్రియల్ 18..** నిడదవోలు నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దపీట వేస్తున్నారని రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ కొనియాడారు. శనివారం సుబ్బరాజుపేటలో నిర్వహించిన 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో ముఖ్యమంత్రితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 'ప్రజా వేదిక'లో మంత్రి దుర్గేష్ నియోజకవర్గ ప్రగతిని వివరిస్తూనే, పెండింగ్‌లో ఉన్న కీలక సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు.

స్వర్ణాంధ్ర - స్వచ్ఛఆంధ్ర కార్యక్రమానికి విచ్చేసిన సీఎం చంద్రబాబు నాయుడు కు మంత్రి దుర్గేష్ నియోజకవర్గం ప్రజలందరి తరపున ఘన స్వాగతం పలికారు. అందరికీ మార్గదర్శకులుగా, ప్రపంచంలో దార్శనికత కలిగిన నేతగా సీఎం చంద్రబాబు నాయుడును మంత్రి దుర్గేష్ అభివర్ణించారు. సమకాలీన రాజకీయాల్లో పరిపాలన దక్షతతో కూడిన అద్భుతం సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వ పటిమ అన్నారు. నాటి అవిభాజ ఆంధ్ర ప్రదేశ్ ను, నేటి విభాజిత ఆంధ్రప్రదేశ్ ను ఆధునిక ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబు నాయుడు చేస్తున్న ప్రయత్నాలు, తద్వారా సాధించిన ఫలితాలు సామాన్య ప్రజలకు చేరువయ్యాయని కొనియాడారు. ఈ క్రమంలో ఆయన చూపిన దక్షత స్వర్ణాంధ్రప్రదేశ్ కు ప్రాతిపదికగా మారాయని అన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో, సీఎం చంద్రబాబు నాయుడు క్యాబినెట్ లో ఒక సభ్యుడిగా, సహచర మంత్రిగా పనిచేయడం అదృష్టంగా, పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు. సీఎం చూపిస్తున్న ప్రగతితో సూపర్ సిక్స్ సూపర్ డూపర్ హిట్ అయిందన్నారు..

మహిళల సాధికారత కోసం కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టిందన్నారు.. స్త్రీ శక్తి ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామన్నారు. అన్నదాత సుఖీభవ, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పెంపు, దీపం 2 పథకం, తల్లికి వందనం తదితర అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. 21 నెలల కాలంలో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న దార్శనికుడు సీఎం చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు. పర్యావరణ, ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీట వేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతినెల మూడో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహిస్తూ భావితరాల భవిష్యత్తుకు భరోసానిస్తున్నారని అన్నారు. ఇంత గొప్ప కార్యక్రమానికి నిడదవోలు వేదిక కావడం ఆనందంగా ఉందన్నారు.రూ. 5.5 కోట్లతో మాలకోడు చెరువు సుందరీకరణకి.. పట్టణంలోని మురుగు నీటిని శుద్ధి చేసే ఎస్టిపీ ప్లాంట్ కి సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.1025 కోట్లతో ఎస్ టి పి ప్లాంట్స్ కి నేడు శంకుస్థాపన చేయడం గొప్ప విషయం అన్నారు.. ఇటువంటి మహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు నిడదవోలుకు విచ్చేసిన సీఎం చంద్రబాబు నాయుడుకి ఘన స్వాగతం పలుకుతున్నామని మంత్రి దుర్గేష్ అన్నారు. 21 నెలల్లో రూ. 500 కోట్లతో నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించినందుకు సీఎం చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు - మిగతా వార్త 2లో





పార చేతబట్టి మట్టిపూడికను తీసి, మట్టితట్టలను స్వయంగా ఉపాధిహామీ శ్రామికులకు అందించి అందరికీ జోష్ నింపిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి



## రాష్ట్రంలోనే తొలిసారిగా ఏలూరులో సేంద్రియ ఆహార ఉత్పత్తులు మెగా మేళా ఏర్పాటు

## రైతులకు శుభపరిణామం

- సేంద్రియ ఆహార అలవాట్లును చేసుకుని మనమంతా ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, పక్రృతి వ్యవసాయ రైతులకు అండగా నిలవాలి
- 80 మంది ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తి రైతులు, 180 వివిధ రకాలు ఉత్పత్తులు,50 స్టాల్స్ ఏర్పాట్లు.
- సేంద్రియ ఆహార ఉత్పత్తులు తొలిరోజు మెగా మేళాను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి లాంఛనంగా ప్రారంభించారు
- జిల్లా కలెక్టరుతో పాటు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, డిసియంయస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ

మిగతా 2

## నిడదవోలులో విపక్షాల వైఖరిపై నిరసన

**నిడదవోలు (మనసులో మాట) ఏప్రియల్ 18..** మహిళా రిజర్వేషన్ బిల్లు అడ్డుకున్న విపక్షాల వైఖరికి నిరసనగా నిడదవోలులో మహిళలు, జనసేన, బీజేపీ నేతలతో నిర్వహించిన ర్యాలీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు రామానాయుడు , కందుల దుర్గేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ , పలువురు నేతలుతో కలిసి స్వయంగా ప్లకార్డు పట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.




### యువత మాదక ద్రవ్యాలా భారిన పడకుండా

## ఈగల్ క్లబ్బులను చైతన్య వంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆదేశాలు**



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 17..** యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు అన్ని పాఠశాలు, కళాశాల్లో ఈగిల్ క్లబ్బులను చైతన్యవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ వివేకానంద హాలులో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జిల్లాపోలీస్ సూపరింటెండెంట్ జి. బిందు మాధవ్ సంయుక్తంగా వివిధశాఖల అధికారులతో నార్కోటిక్స్ కోఆర్డినేషన్ (అంకార్డ్ ) సమావేశం నిర్వహించారు. సమావేశంలో డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా జిల్లాలో చేపట్టిన అవగాహన, ఎన్ఫోర్స్ మెంట్ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ సమీక్షించి మాదక ద్రవ్యాల నిర్మూలనకు అనురించాల్సిన కార్యాచరణలను సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల - మిగతా వార్త 2లో



## అందరికీ సమాన న్యాయం అందించడమే లక్ష్యం

**- డీఎల్ఎస్ఏ సెక్రటరీ ఎన్ శ్రీలక్ష్మి**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 18:** అందరికీ సమాన న్యాయం అందేలా కృషి చేయడమే న్యాయ సేవాధికార సంస్థ ముఖ్య ఉద్దేశమని డిఎల్ఎస్ఏ సెక్రటరీ ఎన్ శ్రీలక్ష్మి తెలిపారు. శనివారం న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో ప్యానల్ అడ్వకేట్లు, లీగల్ వాలంటీర్లకు - మిగతా వార్త 2లో



## అందరికీ సమాన న్యాయం అందించడమే లక్ష్యం

- మొదటి పేజీ తరువాయి నిర్వహించిన ప్రత్యేక శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ మహిళలు, పిల్లలు, సీనియర్ సిటిజన్లు, ఎస్సీ, ఎస్టీ, ఇతర బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సముచిత న్యాయం ఉచితంగా అందించేందుకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. అందులోనే సేవాధికార సంస్థ యొక్క సార్థకత, పరమార్థం ఉన్నదన్నారు. ఉచిత సహాయం కోసం ఏర్పాటు చేసిన డయల్ నెంబర్ 15100 గురించి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. అలాగే న్యాయ సేవాధికార సంస్థ రూపొందించిన పలు పథకాల ప్రయోజనాలను ప్రజలకు చేరవేయాలని లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ ఎన్ విలియం కారీ, జీ ఉదయ్ కుమార్, యూ ఉదయశ్రీ, బీ జగదీశ్ కుమార్, ప్యానల్ అడ్వకేట్లు, లీగల్ వాలంటీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈగల్ క్లబ్బులను చైతన్య వంతం చేయాలి



- మొదటి పేజీ తరువాయి సమాజానికి, ముఖ్యంగా యువతకు ఎదరౌతున్న ముప్పు, వాటి నిర్మూలన ఆవశ్యకతలపై ప్రజలలో అవగాహన పెంచాలని, డ్రగ్స్ పై పోరాటంలో అందరిని భాగస్వాములను చేయాలని కోరారు. పాఠశాలలు, కళాశాలల్లో ఏర్పాటు చేసి ఈగిల్ క్లబ్ లను చైతన్యవంతం చేయాలని, విద్యార్థులను, వారి ద్వారా తల్లిదండ్రులనూ డ్రగ్స్ దుష్ప్రభావాల పట్ల అప్రమత్తం చేయాలని సూచించారు. విద్యాసంస్థల పరిసరాలలోని పాన్ షాప్ లపై గట్టి నిఘా ఉఃచాలన్నారు. విద్యార్థుల ప్రవర్తనలో మార్పులు గమనించిన వారు సమాచారం అందించేందుకు స్కూళ్లలో డ్రాప్ బాక్సులు ఏర్పాటు చేయాలన్నారు. డ్రగ్స్ బానిసలుగా మారిన వ్యక్తుల డిఅడిక్షన్, రిహేబిలిటేషన్ కొరకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. మాదక ద్రవ్యాల రవాణా, విక్రయాలు, వినియోగం గరించి సమాచారం అందించేందుకు ఏర్పాటు చేసిన 1972 టోల్ ఫ్రీ నెంబర్ ప్రతి ఒక్కరికీ తెలిసేలా ముమ్మరంగా ప్రచారం చేయాలన్నారు.జిల్లాలో గుర్తించిన డ్రగ్స్ బ్లాక్ స్పాట్ లలో అక్రమ కార్యకలాపాలను అరికట్టేందకు ఎన్ఫోర్స్మెంట్ పటిష్టం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ జి. బిందుమాధవ్ మాట్లుడుతూ డ్రగ్స్ నిర్మూలన చర్యలలో భాగంగా డ్రోన్స్ వంటి ఆధునిక సాంకేతికతలు వాడుతూ ట్రాకింగ్, ఇంటిలిజెన్స్ వ్యవస్థలను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. అనుమాని డ్రగ్స్ కార్యకలాపాలు గరించి తెలిసిన వరెవరైనా పోలీసు శాఖకు సమాచారం అందించి మాదక ద్రవ్యాల నిర్మూలనలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్, రెవన్యు, విద్య తదితర సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిడదవోలు అభివృద్ధికి సహకరించండి

- మొదటి పేజీ తరువాయి తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఉండ్రాజవరం, నిడదవోలు రూరల్, పెరవలి మండలాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. సంక్షేమాన్ని అభివృద్ధిని సమపాళ్లలో రంగరించి తీసుకెళ్తున్న విధానం సామాన్య ప్రజల్లో ఆనందానికి కారణమైందన్నారు.

**ముఖ్యమంత్రికి మంత్రి దుర్గేష్ విన్నవించిన కీలక అంశాలు:**
నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛలను నెరవేర్చాలని కోరుతూ మంత్రి దుర్గేష్ సీఎంకు విజ్ఞప్తి చేశారు. నిడదవోలు -తాడేపల్లిగూడెం కలిపే ప్రధాన రహదారి మార్గంలో కీలకమైన కంసాలి పాలెం- మాధవరం వంతెన ఎర్రకాలువ ఉధృతికి కొట్టుకుపోయిందని.. దాన్ని పునర్నించాలని విజ్ఞప్తి చేశారు.. తద్వారా 25 గ్రామాల్లోని 10000 మంది ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. 30-40 దేవాలయాలకు, స్మశాన వాటిక లకు వెళ్లేందుకు ప్రధాన మార్గమైన చినకాశి రేవు వంతెన నిర్మాణానికి 5.50 కోట్లతో ఇప్పటికే ప్రతిపాదనలు సమర్పించామన్నారు. స్థానికంగా ఉన్న 30 పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దాలని కోరారు.. గత ప్రభుత్వం హెచ్ఆర్ సాంక్షనింగ్ లేకుండా మసిపూసి మారేడు కాయ చేసిందని.. ఇది ఒక కంటితుడుపు చర్యగా పేర్కొన్నారు. తాము సీఎం ను ప్రత్యేకంగా కలిసిన సందర్భంలో హెచ్ఆర్ పాలసీ ప్రకారం వైద్యులు, సిబ్బంది జీతభత్యాలు, బిల్డింగ్ నిర్మాణానికి పూర్తిస్థాయి అనుమతులు ఉన్నప్పుడే ఇది సాధ్యపడుతుందని సీఎం అన్నట్లు గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఇండోర్ స్టేడియం నిర్మించాలన్న సంకల్పం మేరకు నిడదవోలులో కూడా మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. రోడ్ కం రైల్ బ్రిడ్జి లేని సమయంలో నిడదవోలు బస్టాండ్ కి ఘన చరిత్ర ఉండేదని.. ప్రస్తుతం ఎలాంటి అభివృద్ధికి నోచుకోకుండా ఉందని తెలిపారు.. ప్రత్యేక దృష్టిసారించి బస్టాండ్ ఆధునికీకరణకు చర్యలు తీసుకోవాలని సీఎంను కోరారు. ప్రతి ఏటా ఎర్రకాలువ ముంపు వల్ల పదివేల ఎకరాలు ముంపు గురవుతుందని తద్వారా వేలాది మంది రైతాంగం నష్టపోతున్నారని సీఎం దృష్టికి మంత్రి దుర్గేష్ తీసుకొచ్చారు.. ఇప్పటికే ఎంపీ పురందేశ్వరి నేతృత్వంలో సంబంధిత ఎర్రకాలువ ముంపుకు శాశ్వత పరిష్కారం చూపించాలని ప్రతిపాదనలు పంపినట్లు గుర్తుచేశారు. నిడదవోలు నుండి ఎర్నగూడెం వెళ్లే రహదారిని బాగు చేయాలని కోరారు.. 2014 -19 మధ్యకాలంలో టిడ్ కో ఇళ్లకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తయిందని, కానీ గత ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించి గడిచిన 5 ఏళ్లలో ఆ ఇంటి నిర్మాణాలను నాశనం చేసిందన్నారు.. కూటమి ప్రభుత్వంలో తిరిగి ఆ నిర్మాణాలను పూర్తి చేసి ప్రజలకు అందించాల్సిన బాధ్యత తమపై ఉందని మంత్రి దుర్గేష్ అన్నారు.

**డబుల్ ఇంజిన్ సర్కార్ - అద్భుత పాలన:**
"ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయం కలిసి నిడదవోలును అభివృద్ధి వైపు నడిపిస్తున్నాయి. కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో డబుల్ ఇంజిన్ సర్కార్ పరుగులు పెడుతోంది. సూపర్ సిక్స్ పథకాలు ఇంటింటికీ చేరువయ్యాయి" అని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందిస్తూ.. మంత్రి దుర్గేష్ నాయకత్వంలో నిడదవోలు అభివృద్ధి చెందుతున్న తీరును అభినందించారు.అంతకుముందు పట్టణంలోని ఎంవీ నగర్ లోని మారుతి లే అవుట్ లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకున్న సీఎం చంద్రబాబు నాయుడు కు మంత్రి దుర్గేష్ సహచర ప్రతినిధులతో కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, జిల్లా ఇన్చార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు, టీడీపీ ఇన్చార్జ్ బూరుగుపల్లి శేషారావు, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ నరసింహ కిషోర్ మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### రాష్ట్రంలోనే తొలిసారిగా ఏలూరులో సేంద్రియ ఆహార ఉత్పత్తులు మెగా మేళా ఏర్పాటు

# రైతులకు శుభపరిణామం

**ఏలూరు, ఏప్రియల్ 18(మనసులో మాట)..** స్థానిక డిసియంయస్ ఫంక్షన్ హాలులో శనివారం రాష్ట్రంలోనే మొదటగా సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు తొలిరోజు మెగా మేళాను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి లాంఛనంగా ప్రారంభించారు. జిల్లా కలెక్టరుతో పాటు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, డిసియంయస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ (చిన్న) పాల్గొన్నారు. వ్యవసాయ అనుబంధ శాఖలు 80 మంది ఆర్గానిక్ వ్యవసాయ రైతులు, 180 రకాలు ఉత్పత్తులు, 50 స్టాల్స్ ను పరిశీలించి, రైతులు, డ్వాక్రా మహిళలు, వినియోగ దారులతో మాట్లాడారు. దేశీయ బియ్యం 8 రకాలు ఉంచిన రథచక్రాన్ని పరిశీలించారు. సెల్ఫీ పాయింటు దగ్గర జిల్లా కలెక్టరు సెల్ఫీ ఫోటో దిగారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లా వ్యవసాయ అనుబంధ శాఖలు అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించినప్పుడు, జిల్లాలో ఆర్గానిక్ వ్యవసాయ రైతులు ఉత్పత్తులతో మెగా మేళా నిర్వహించాలని ఆలోచన వచ్చిందని అన్నారు. ఈ రోజు అందరి సహకారంతో ఆర్గానిక్ మెగా మేళాను ప్రారంభించుకోవడం నాకు ఎంతో సంతోషాన్ని, సంతృప్తిని కలిగిందని అన్నారు. రాష్ట్రానికి ఆదాయంతో పాటు రైతులకు కూడా ఆదాయం పెరగాలని, ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులను ప్రజలు వినియోగించుకుని మంచి ఆరోగ్యంతో ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన ఈ రోజు కార్యరూపం దాల్చిందని అన్నారు. ఏలూరు జిల్లా ఆర్గానిక్ వ్యవసాయ రైతులు ఉత్పత్తులను ప్రోత్సహించి, వారికి అండగా ఉండవలసిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.సేంద్రియ మరియు సహజ వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడం మెగా మేళా యొక్క ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. రైతులకు నేరుగా వినియోగదారులతో సంబంధం కల్పించడం మరియు ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారంపై అవగాహన కల్పించడం అన్నారు. సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించాలని, రైతులు ఉత్పత్తులను నేరుగా వినియోగ దారులకు విక్రయించే వేదిక అన్నారు. ఏలూరు పట్టణ ప్రజలు అందరూ ఆహ్వానితులేనని అన్నారు. వివిధ శాఖలు అధికారులు, ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులను, బంధువులను, స్నేహితులను ఈ మెగా మేళాకు తీసుకురావాలని, తమకు నచ్చినవి కొనుగోలు చేసుకుని రైతులకు భరోసానిద్దామని అన్నారు.



దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ప్రోత్సాహంతో ఆర్గానిక్ వ్యవసాయ రైతులు ఉత్పత్తులు మెగా మేళాను రాష్ట్రంలోనే తొలిసారిగా మన జిల్లాలో ప్రారంభించుకోవడం శుభదినం అన్నారు. జిల్లాలో మొక్కజొన్న రైతులు చాలా నష్టపోతున్నారని అతి తక్కువ ధరలకే దళారులు కొనుగోలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి మొక్కజొన్నకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టరును కోరారు. ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులు వలన మనకు ఆరోగ్యాన్ని ఇవ్వటమే కాకుండా క్యాన్సర్ రోగాన్ని దూరం చేస్తుందని అన్నారు. తొలకరి జల్లు నాటికి రైతులకు, ఉద్యోగులకు, ప్రజలకు సబ్సిడీపై ఆకు, కూరగాయలు విత్తనాలను అందించాలని సూచించారు. వారికి ఉన్న కొద్దిపాటి స్థలంలో గాని బిల్డింగులు పైన గాని ఆకు, కూరగాయలు పండించుకుంటారని, దీని వలన చక్కని ఆరోగ్యం, డబ్బు ఆదా, మనకు ఎంతో సంతృప్తి కలుగుతుందని అన్నారు. ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులు ప్రజలు వినియోగించు కునేలా, రైతులు ప్రోత్సహించడం కోసం మెగా మేళా రెండు రోజులు ఏర్పాటు చేసుకునుట అభినందనీయమని అన్నారు. మంచి కార్యక్రమంలో నేనుకూడ పాల్గొనడం నాకు ఎంతగానో సంతోషం కలిగిందని అన్నారు. ఇటువంటి కార్యక్రమం మన జిల్లాలో ఏర్పాటు చేసుకునుట రాష్ట్రానికే ఏలూరు జిల్లా ఆదర్శంగా ఉందని అన్నారు. రానున్న కాలంలో జిల్లాలో ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులు మరింత ప్రోత్సహించి, ఆరోగ్య ఏలూరు జిల్లాగా కలిసికట్టుగా కృషిచేద్దామని అన్నారు.






# బడి పిలుస్తోంది ర్యాలీ

## - డీఎం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో..

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 18:** రానున్న విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ ల ప్రక్రియ ప్రారంభించినట్టు డీఎమ్ హెచ్ స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ రవి కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 17 నుండి 23 వ తేదీ వరకూ బడి పిలుస్తోంది కార్యక్రమం ప్రారంభించిందని, అందులో భాగంగా ఈ రోజు డీఎమ్ హెచ్ స్కూల్ కాంప్లెక్స్ అవాస ప్రాంతం లో ర్యాలీ నిర్వహించినట్టు తెలిపారు. బడి ఈడు గల బాల బాలికలు అందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్చాలని తల్లిదండ్రులను కోరారు. విద్యార్థినీ విద్యార్థులతో బై పాస్ రోడ్, ఆంధ్ర నగర్, సిమెటరీ పేట, తాడితోట ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పవర్స్ ఎయిడెడ్ స్కూల్ ప్రధానోపాధ్యాయిని వీ పద్మజ, ఉపాధ్యాయులు ఎమ్ వి ఎస్ ఎస్ శాస్త్రి, ఐజాక్ బాబు, నాగ రత్నం, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ హిప్నో కమలాకర్ స్మారకార్థం

# స్కాలర్‌షిప్‌ల ప్రదానం



**రాజమహేంద్రవరం (మనసులో మాట) ఏప్రిల్ 18:** ప్రముఖ హేతువాది, మానవతావాది, సైకాలజీ ప్రచారకుడు డాక్టర్ హిప్నో కమలాకర్ స్మారకార్థం శనివారం ఆదికవి నన్నయ్య విశ్వ విద్యాలయంలో ఇద్దరు సైకాలజీ విద్యార్థినులకు రూ.20 వేలు స్కాలర్‌షిప్‌లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ హిప్నో పద్మా కమలాకర్, గౌరవ అతిథులుగా ప్రిన్సిపాల్ డాక్టర్ పీ విజయ నిర్మల, సైకాలజీ విభాగం హెచ్ఓడీ డాక్టర్ సీహెచ్ఎన్వీ భవాని, సైకాలజిస్టు లు డాక్టర్ వీ జనార్ధనం, డాక్టర్ పీ రమేష్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ లలిత, కే రాజేష్, ఎంటర్ ప్రెన్యుయర్ మాలిని పాల్గొని ఉదయగిరి మాధవి, మసాడా శ్రీదేవికి ఈ స్కాలర్‌షిప్‌లను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ హిప్నో పద్మా కమలాకర్ మాట్లాడుతూ "సైకాలజిస్టులు పిల్లల లాంటి కుతూహలం, సరళతతో ఆలోచిస్తేనే మానసిక సమస్యలను సులభంగా గుర్తించి పరిష్కరించగలరు" అన్నారు. మనిషి మనసును అర్థం చేసుకోవాలంటేడ మనలోని పిల్లవాడి మనసును మేల్కొలపాలన్నారు. పిల్లలలో ఉండే నిర్దోషితనం, ప్రశ్నించే స్వభావం, ప్రస్తుత క్షణంలో జీవించే లక్షణాలు సైకాలజిస్టులకు అవసరమన్నారు. సమస్యలను క్లిష్టంగా కాకుండా సులభంగా అర్థం చేసుకోవడం ద్వారా సమర్థవంతమైన పరిష్కారాలు అందించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్టులు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భవిష్యత్తులో కూడా ఈ తరహా స్కాలర్‌షిప్‌లు కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.

# నిరుద్యోగ రహిత రాజమహేంద్రవరం సాధనే లక్ష్యం

- ప్రతి రెండునెలలకు ఒకసారి జాబ్ మేళా .. ఏడాదికొకసారి మెగా జాబ్ మేళా - మార్గాని భరత్ రామ్ జాబ్ సెంటర్ నిరంతర ప్రక్రియ ఇది
- వెబ్ సైట్ కూడా పెడుతున్నాం .. అందులో నమోదు కావచ్చు - ఆయా కంపెనీల నుంచి ట్రైనర్స్ కూడా రప్పించి శిక్షణ ఇప్పిస్తాం
- వచ్చే మూడేళ్ళలో 15 వేల నుంచి 20 వేల ఉద్యోగాల కల్పన లక్ష్యం - జాబ్ మేళా సందర్భంగా మాజీ ఎంపీ భరత్ వెల్లడి




**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 18:** నిరుద్యోగ రహిత రాజమహేంద్రవరం సాధించాలన్న లక్ష్యంతో జాబ్ మేళా నిర్వహిస్తున్నామని వైఎస్సార్ సీపీ జాతీయ అధికార ప్రతినిధి, రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ చెప్పారు. ఇది నిరంతర ప్రక్రియ అన్నారు. ప్రతి రెండు నెలలకొకసారి జాబ్ మేళా, ఏడాది కొకసారి మెగా జాబ్ మేళా నిర్వహిస్తామని తెలిపారు. శనివారం స్థానిక వీఎల్.పురం మార్గాని ఎస్టేట్స్ ,లో జాబ్ మేళా నిర్వహించారు. ఈసందర్బంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ నిరుద్యోగరహిత రాజమహేంద్రవరం లక్ష్యంగా ,రాజమహేంద్రవరం పార్లమెంట్ నిరుద్యోగ యువతకోసం జనవరి నెలలో సుమారు 75 కంపెనీలతో మంజీరా కన్వెన్షన్ లో నిర్వహించిన మెగా జాబ్ మేళా విజయవంతం అయిందని గుర్తుచేసారు. ఈ జాబ్ మేళాలు నిరంతరం జరిగే ప్రక్రియ గా ఆరోజునే ప్రకటించామన్నారు. అందుకు అనుగుణంగానే పనిచేస్తున్నామని తెలిపారు. అందుకే ఇది మార్గాని భరత్ రామ్ జాబ్ సెంటర్ గా నడుస్తుందని ఆయన తెలిపారు. అదేవిధంగా మార్గాని భరత్ పేరుతొ ఒక వెబ్ సైట్ కూడా ప్రారంభిస్తున్నామని భరత్ తెలిపారు. ఇందులో నిరుద్యోగ యువత, విద్యార్థులు తమ విద్యార్హతలను బట్టి ఈ వెబ్ సైట్ లో నమోదు కావచ్చని ఆయన సూచించారు. ప్రతిరెండు నెలలకొకసారి జరిగే జాబ్ మేళాకు ఇది దోహద పడుతుందని ఆయన తెలిపారు. అలాగే ఏ ఐ, మాన్యుఫాక్చరింగ్, బీపీఓ, బ్యాంకింగ్, ఫార్మా, ఈ-కామర్స్ లాంటి కంపెనీల నుంచి ట్రైనర్స్ కూడా రప్పించి నిరుద్యోగులకు ఓరియెంటేషన్ శిక్షణ కూడా అందించేలా చూస్తామని ఆయన ప్రకటించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ తమవంతు బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని చేస్తున్నామని వచ్చే మూడేళ్ళలో కనీసం 15వేల నుంచి 20వేల మందికి రాజమండ్రి పార్లమెంట్ పరిధిలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలన్నదే లక్ష్యమని మాజీ ఎంపీ భరత్ చెప్పారు. గత జనవరిలో జరిగిన మెగా జాబ్ మేళాలో ఉద్యోగం పొందిన యువతి ఇప్పుడు సదరు కంపెనీ నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించడానికి ఇంఛార్జిగా రావడం ఆనందంగా ఉందన్నారు. ఎంత మందికి వీలయితే అంత మందికి ఉపాధి కల్పించడానికి కృషి కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్బంగా హెచ్ ఆర్ కో డాట్ కంపెనీ హెచ్ ఆర్ సుష్మిత మాట్లాడుతూ గతంలో మార్గాని భరత్ రామ్ నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఉద్యోగం పొంది, ఇప్పుడు ఆయన నిర్వహించే జాబ్ మేళాకు నేను పనిచేసే కంపెనీ నుంచి ఇంటర్వ్యూ నిర్వహించడానికి రావడం ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కాగా ఈ జాబ్ మేళాలో సుమారు 500మందికి మాజీ ఎంపీ మార్గాని భరత్, మార్గాని నాగేశ్వరరావు తో పాటు ముఖ్య అతిథులు మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, డాక్టర్ గూడూరి శ్రీనివాసరావు, డిసిసిబి మాజీ అధ్యక్షుడు ఆకుల వీర్రాజు చేతుల మీదుగా అపాయింట్ మెంట్ ఆర్డర్స్ ఇచ్చారు.

# నగరానికి మెరుగైన తాగునీటి సరఫరా

- వేసవి దృష్ట్యా ముందస్తు చర్యలు - 7 డివిజన్లకు రోజుకు రెండు పూటల నీటి సరఫరా

-పవర్ కట్ సమస్యలకు జనరేటర్ ఏర్పాటు - రూ.3.06 కోట్లతో 1000 కెఎల్ ఓవర్ హెడ్ ట్యాంక్ ప్రారంభం - ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 18:** నగరంలోని పలు డివిజన్లకు తాగునీటి సరఫరా మెరుగుదలకు కీలక అడుగు పడింది. నగరంలోని టింబర్ యార్డ్ ప్రాంతంలో నిర్మించిన 1000 కిలో లీటర్ల సామర్థ్యం (సుమారు 10 లక్షల లీటర్లు) కలిగిన ఓవర్ హెడ్ ట్యాంక్‌ను నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) శనివారం ప్రారంభించారు. 15వ ఫైనాన్స్ కమిషన్ నిధుల నుంచి రూ.3.06 కోట్ల వ్యయంతో ఈ ట్యాంక్ నిర్మాణం పూర్తయింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇప్పటి వరకు సీతంపేట ఓవర్ హెడ్ ట్యాంక్‌పై ఆధారపడి ఉన్న 34 నుంచి 42వ వార్డులకు తగిన నీటి సరఫరా అందించడంలో ఇబ్బందులు ఎదురయ్యాయని తెలిపారు. ముఖ్యంగా అప్‌ల్యాండ్ ప్రాంతాల కారణంగా రోజుకు రెండు పూటలూ సరిపడా నీరు అందించలేకపోయామన్నారు. కొత్తగా ప్రారంభించిన ట్యాంక్ ద్వారా 34, 40, 41 వార్డులకు పూర్తి స్థాయిలో, అలాగే చుట్టుపక్కల వార్డులకు నీటి సరఫరా అందిస్తామని చెప్పారు. అలాగే సీతంపేట ట్యాంక్‌తో అనుసంధానం ద్వారా ఉదయం, సాయంత్రం కనీసం ఒక్కో గంట నీటి సరఫరా నిరంతరంగా అందేలా ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. నీటి శుద్ధి కేంద్రంలో విద్యుత్తు అంతరాయం వచ్చినా సరఫరా ఆగకుండా ఉండేందుకు రూ.1 కోటి వ్యయంతో జనరేటర్‌ను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదనంగా క్వారీ ప్రాంతానికి శాశ్వత పరిష్కారంగా 20 ఎంఎల్డీ సామర్థ్యంతో కొత్త వ్యవస్థను అమృత్ 2.0 పథకం కింద రూ.95 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. నగర పాలక సంస్థ కమిషనర్ రాహూల్ మీనా మాట్లాడుతూ ఈ రిజర్వాయర్ ద్వారా సుమారు ఏడు వార్డులకు రోజుకు రెండు పూటలూ కనీసం ఒక్కో గంట నీటి సరఫరా నిర్ధారించబడుతుందని చెప్పారు. వేసవిలో పెరిగే అవసరాలు, తక్కువ వర్షపాతం పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాజెక్ట్ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. రాబోయే పుష్కరాల సందర్భంగా నగరానికి వచ్చే భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కూడా నీటి సరఫరా సామర్థ్యాన్ని పెంచడం అత్యవసరమని కమిషనర్ వివరించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా నగర ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా కల్పించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

# పాడా' పీడీ శివరామ్ ప్రసాద్ పర్యటన - అభివృద్ధి పనులపై కీలక ఆదేశాలు

**గొల్లప్రోలు, (మనసులో మాట) ఏప్రిల్ 18:** పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ డా. ఎన్. వి. శివరామ్ ప్రసాద్ శనివారం గొల్లప్రోలు మండలంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సురంపేట బ్రిడ్జి, ఇరిగేషన్ కాలువ గేట్ల వద్ద గుర్రపుడెక్క తొలగింపు పనులను తనిఖీ చేసి, వినియోగంలోకి తేవడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**పాఠశాలలు, ఆసుపత్రుల తనిఖీ**

మండలంలోని పలు ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన ఆయన, విద్యార్థుల సంఖ్యను పెంచాలని,కంపౌండ్ వాల్, ప్లాంటేషన్ వంటి మౌలిక సదుపాయాలకు అంచనాలు సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పట్టణంలోని పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీలను తనిఖీ చేసి, వైద్య సిబ్బంది రోగులకు చిరునవ్వుతో, సానుకూల దృక్పథంతో మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. ఆసుపత్రుల్లో అదనపు సౌకర్యాల కోసం ప్రతిపాదనలు పంపాలని ఇంజనీరింగ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**జిల్లా టాపర్‌కు సన్మానం**

ఈ పర్యటనలో భాగంగా ఇటీవల ఇంటర్ ఫలితాల్లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన గొల్లప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినిని శివరామ్ ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించి, ఘనంగా సత్కరించారు. అనంతరం 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి మొక్కలు నాటారు. ఈ పర్యటనలో పిఠాపురం మున్సిపల్ కమిషనర్ నామా కనకారావు, తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ, ప్రజాప్రతినిధులు వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



## విస్తృతంగా అగ్నిమాపక అవగాహన

**- వారోత్సవాల సందర్భంగా ప్రజల్లో భద్రతా జాగ్రత్తలపై చైతన్యం**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 18:** అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా శనివారం రాజమండ్రి హెచ్‌పీ గ్యాస్ కంపెనీ, ప్రకాశ్ నగర్, హెచ్‌పీ పెట్రోల్ బంక్, రాజా థియేటర్, పోస్టల్ కాలనీ, ధవళేశ్వరంలోని హార్లిక్స్ ఫ్యాక్టరీలలో అగ్నిమాపక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో సుమారు 100 మంది సిబ్బంది పాల్గొనగా, అగ్నిమాపక సిబ్బంది భద్రతా చర్యలపై వివరణ ఇచ్చారు. పాంప్లెట్లు పంపిణీ చేసి, వాల్ పోస్టర్లు అంటించి అగ్నిప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో పేరూరి శ్రీనివాస్, సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి, రాజమహేంద్రవరం, ఇతర అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## నారీ కాదు మోడీ గారడీ

**- మహిళల పై చిత్తశుద్ధి ఉండుంటే ఒక్క మహిళా రిజర్వేషన్ బిల్లు పెట్టవచ్చు కదా?**

**- ఎన్ని రాజకీయ డ్రామాలు ఆడినా వచ్చే ఎన్నికల్లో బీజేపీ ఇంటికి వెళ్లడం ఖాయం**

**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తాటిపాక మధు**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 18:** నారీ- సారీ అనే పేరుతో అలాగే మహిళలను పార్లమెంటులోకి అడుగు పెట్టకుండా ఇండియా కూటమి అడ్డుకుందని బీజేపీ చేస్తున్న ప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టాలని.. నారీ పై ప్రేమ కాదని ఇది మోదీ డ్రామా అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తాటిపాక మధు విమర్శించారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. నిజంగా మోదీకి మహిళల పట్ల గౌరవం, చిత్తశుద్ధి ఉంటే ఒక్క మహిళా రిజర్వేషన్ బిల్లు పెట్టవచ్చు కదా.. అలా కాకుండా పునర్విభజన బిల్లుతో ముడిపెట్టడం మంచిది కాదన్నారు. వచ్చే ఎన్నికల్లో నెగ్గడం కోసం ఈ రాజకీయ డ్రామాలు అని మధు వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు 2023లోనే ఆమోదం పొందిందని, ఇప్పుడు దాన్ని సవరించి డీలిమిటేషన్‌కి లింకు చేయాలన్న కుట్ర ఓడిపోయిందని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ అమలును ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేయడానికి బీజేపీ డీలిమిటేషన్ బిల్లుకు లింకు పెట్టిందని, దీని వల్ల మహిళలకు అన్యాయం జరుగుతుందని, ముఖ్యంగా ఎస్‌సి, ఎస్‌టి బలహీనవర్గాల మహిళలకు ఎక్కువ అన్యాయం జరుగుతుందని వివరించారు. రాజ్యాంగ సవరణకు ప్రతిపక్షాల సహకారం అవసరమని తెలిసినా మోడీ ప్రభుత్వం ప్రతిపక్షాలతో సంప్రదించకుండా ఏకపక్షంగా డీలిమిటేషన్ తీసుకొచ్చిందని, తద్వారా ఆంధ్రప్రదేశ్‌తో సహా అనేక రాష్ట్రాలు నష్టపోతాయని మధు అన్నారు. ఈ కుట్ర తెలిసిన టిడిపి, వైసిపిలు బిల్లుకు ఆమోద తెలిపాయని వివరించారు. ఒక వైపు జనాభా లెక్కలు జరుగుతున్నా 2011 లెక్కలను పరిగణనలోకి తీసుకోవడం అంటే పెరిగిన జనాభాకు అనుగుణంగా ఎస్‌సి, ఎస్‌టి రిజర్వేషన్లు పెరగవని పేర్కొన్నారు. రాష్ట్రానికి సామాజిక న్యాయానికి వ్యతిరేకంగా ఈ బిల్లు తెచ్చారని తెలిపారు. ఆ పేరుతో మహిళా రిజర్వేషన్లను అమలు చేయకుండా వాయిదా వేయడానికి బిజెపి కుట్ర పన్నిందని, అది నేడు ఓడిపోయిందని తెలిపారు.

**ఓడిపోతామని తెలిసి కూడా ప్రవేశపెట్టిన బిల్లు..**

జరగబోయే ఎలెక్షన్లను దృష్టిలో పెట్టుకుని మహిళా ఓటర్లకు గాలం వేసేందుకు చేసిన రాజకీయ ఎత్తుగడ అని ఈబిల్లు ఓడినా గెలిచినా కొంత మంది మహిళల ఓట్లు తమకు పడతాయనే దుర్మార్గపు ఆలోచన అని మధు అన్నారు. ఎల్లకాలం ప్రజలను మోసం చేయలేరని, వచ్చే ఎన్నికల్లో బిజెపి నియంతృత్వ పాలనకు ప్రజలు చరమగీతం పాడతారని మధు హెచ్చరించారు.

# పార్లమెంట్ లో ప్రతిపక్షాల గెలుపు

**- దేశం లో ప్రజా స్వామ్యానికి మలుపు - పార్లమెంట్ లో వీగిన 131వ రాజ్యాంగ సవరణ తీర్మానం**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 18:** భారత పార్లమెంట్ లో శుక్రవారం జరిగిన సంఘటన బీజేపీ కుట్ర పూరిత ఆలోచనలకు, ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలకు, రాజ్యాంగ వ్యతిరేక ఆలోచనలకు చెంప పెట్టు గా భావించవచ్చునని రాజమహేంద్రవరం కాంగ్రెస్ కమిటీ అర్బన్ జిల్లా అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ వ్యాఖ్యానించారు.
బీజేపీ ప్రభుత్వం మహిళా బిల్ పేరు తో 131 వ రాజ్యాంగ సవరణ ద్వారా డీ లిమిటేషన్ బిల్ ను ఆమోదింపజేయాలనే కుట్ర పూరిత ఆలోచనను పార్లమెంలో ప్రతి పక్ష పార్టీ లు కలిసికట్టుగా వ్యతిరేకిచడం సంతోషించాల్సిన విషయం అన్నారు. ఈ సంఘటన దేశంలో రాబోవు రోజులలో జరిగే అధికార మార్పిడిని సూచిస్తోంద న్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం జరిగే డీ లిమిటేషన్ వలన గాని లేక ప్రస్తుతం ఉన్న సంఖ్య పై 50 శాతం పెంపు ద్వారా గాని జరిగే ప్రక్రియ ద్వారా దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్ట పోవటమే కాకుండా బీజేపీ పాలిత రాష్ట్రాలకు మేలు జరగటం ద్వారా వారి పాలనను సుస్థిరం చేయాలనే ఆలోచనతో బీజేపీ ఈ ఎత్తు గడ వేసిందన్నారు. ఈ విధానం ద్వారా దక్షిణాది రాష్ట్రాలు ఆర్థికంగా కూడా నష్టపోయే అవకాశాలు వున్నాయన్నారు. కాంగ్రెస్ తమ మిత్ర పక్షాలు అయిన ఇండియా కూటమి సభ్యులతో కలసి ఈ బిల్లును వ్యతిరేకించడం ఓటింగ్ కోరటం బీజేపీ అవసరమైన 2/3 వంతు మెజారిటీ సాధించ లేక పోవడం చూస్తూ ఉంటే త్వరలోనే బీజేపీ కబంద హస్తలా నుండి దేశం విముక్తి పొందే అవకాశం వుందన్నారు. ఇక రాష్ట్ర పార్టీల విషయానికి వస్తే డీ లిమిటెషన్ ద్వారా రాష్ట్రానికి రాజకీయంగా, ఆర్థికంగా నష్టం జరుగుతుందని తెలిసినా రాష్ట్రంలోని టీడీపీ, జన సేన, వైసీపీలు బిల్లును వ్యతిరేకించ కుండా అనుకూలంగా వ్యవహరిచడం ద్వారా ఆయా పార్టీలు రాష్ట్ర ప్రజలకు ద్రోహం చేస్తున్నట్టుగా గుర్తించవచ్చు అన్నారు. రాష్ట్రానికి, ప్రజలకు నష్టం జరుగుతున్నా తమ రాజకీయ స్వలాభాల కోసం ప్రాకులాడుతున్న ఈ పార్టీలను ప్రజలు రాబోవు రోజులలో ఇంటికి పంపాలన్నారు. 2023 లో అమోదింపబడిన మహిళా బిల్లు 33 శాతం రిజర్వేషన్ బిల్లును బీజేపీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, ఎస్సీ, ఎస్టీలు అధికంగా మద్దతుగా ఉన్న వైసీపీ కూడా ఈ బిల్ కి మద్దతుగా వ్యవహరిచడం బాధాకరం ఇకనైనా ఆయా వర్గాలు వైసీపీని వీడి ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కోసం శ్రమిస్తున్న కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా పార్టీలోకి రావాలని కోరారు. పార్లమెంట్ లో ప్రతిపక్షాల ఐక్యత రాబోయే రోజులలో కూడా ఇలాగే కొనసాగాలని బాలేపల్లి మురళీధర్ ఆకాంక్షించారు.

# వారసత్వ సంపదను పరిరక్షించాలి

**- పాత బ్రిడ్జిపై సండే బజార్ ఏర్పాటు చేయాలి - వారసత్వ దినోత్సవం సభలో సన్నిధానం శాస్త్రి**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 18:** గోదావరి పుష్కరాల నాటికి ఉమ్మడి గోదావరి జిల్లాలలోని వారసత్వ కట్టడాలన్నింటినీ పటిష్ఠపరచి యాత్రీకుల సందర్శనకు తగు ఏర్పాట్లు చేయాలని సి.పి.బ్రౌన్ మందిరం నిర్వాహకుడు సన్నిధానం శాస్త్రి రాష్ట ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. యునెస్కో సూచనల ప్రకారం జాతీయ వారసత్వ కట్టడాలను పరిరక్షించే బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని ఆయన స్పష్టం చేశారు. ‘ ప్రపంచ వారసత్వ దినోత్సవం‘ సందర్భంగా మాదేటి రాజాజీ మెమోరియల్ ఆర్ట్ అకాడమి, వారసత్వ కట్టడమైన వీరేశలింగం టౌన్ హాల్ లో శనివారం సాయంత్రం నిరాడంబరంగా నిర్వహించిన సభలో సన్నిధానం శాస్త్రి మాట్లాడారు. వందేళ్ళ క్రితం నిర్మించిన వారసత్వ కట్టడం హేవలక్ బ్రిడ్జి ని, పర్యాటకంగా అభివృద్ధి చేయాలని, ద్వి చక్ర వాహనాలకు, పాదచారులకు మాత్రమే అనుమతిస్తూ పాత బ్రిడ్జిని పటిష్ఠం చేయాలని ఆయనఈ సందర్భంలో కోరారు. పూర్వపు పశ్చిమ గోదావరి జిల్లా పంచాయతీలు, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ సహా పలు సంస్థలు పాత బ్రిడ్జి ని ద్విచక్ర వాహనాల వినియోగం కోసమూ పాదచారులకు వినియోగించాలని తీర్మానం చేశాయని ఆయన గుర్తు చేశారు. బ్రిడ్జి క్రింద నుంచీ పైపు లైన్ లు వేసుకుని, బ్రిడ్జి పటిష్ఠతకు ఓఎన్జీసీ సైతం ముందుకు వచ్చిందని సన్నిధానం శాస్త్రి గుర్తు చేశారు. పాత బ్రిడ్జిని పటిష్ఠం చేసిన తరువాత సండే బజార్ నిర్వహించాలని కూడా ఈ సందర్భంలో సన్నిధానం శాస్త్రి కోరారు. సండే బజార్ నిర్వహణతో పర్యాటకం అభివృద్ధితో పాటు, బ్రిడ్జి నిర్వహణకు ఆదాయమూ సమకూరుతుందని ఆయన తెలిపారు. పాత బ్రిడ్జి నుంచీ గోదావరి లంకలకు దిగే విధంగా, ఫ్లోటింగ్ రెస్టారెంట్ ను పర్యాటక శాఖ నిర్వహించాలని ఆయన కోరారు. తొలుత వీరేశలింగం విగ్రహానికి సన్నిధానం శాస్త్రి పూలమాల వేశారు. కార్యక్రమంలో మాదేటి రాజాజీ మెమోరియల్ ఆర్ట్ అకాడమి వ్యవస్థాపక కార్యదర్శి మాదేటి రవిప్రకాష్, ప్రముఖ చిత్రకారుడు తారా నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# నన్నయలో ఘనంగా 20 వసంతాల వేడుకలు




**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 18:** ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ నాయకత్వంలో 20 వసంతాల వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ బిల్డింగ్ లో మనసు మమత మమకారం అనే కార్యక్రమాన్ని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ ప్రారంభించారు. విద్యార్థులు తల్లిదండ్రుల పట్ల గౌరవాన్ని కలిగి, ఆశీర్వాదాలు తీసుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని చెప్పారు. స్థానిక గ్రామాల నుండి 20 మంది పెద్దలను తీసుకువచ్చి వారికి వస్త్రాలు బహూకరించి వారి ఆశీర్వాదాలను విద్యార్థులు అందుకున్నారని తెలిపారు. విశ్వ విద్యాలయ చాళుక్య ద్వారం వద్ద ‘జ్ఞాపకం ఓ జ్ఞాపిక‘ కార్యక్రమాన్ని ప్రారంభించిన వీసీ వివరాలు తెలిపారు. విశ్వ విద్యాలయంలోని అధ్యాపక ఆధ్యాపకేతర సిబ్బంది ఇటుకలు తీసుకువచ్చి 20 వసంతాల వేడుకలకు చిహ్నంగా ఒక స్థూపాన్ని నిర్మిస్తున్నామని చెప్పారు. యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్లో “వికాసం వైపు“ అనే కార్యక్రమాన్ని ప్రారంభించి విశ్వ విద్యాలయ పరిపాలనలో మొట్ట మొదటి బాధ్యతలు నిర్వహించిన సిబ్బందిని సన్మానించి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. తర్వాత “గంగా గోదావరి జ్ఞానం‘ కార్యక్రమంలో విశ్వ విద్యాలయంలోని పూర్వం నుండి ఉన్న చెట్టుకు గంగా గోదావరి సమ్మేళత జలాలను పోశారు. యూనివర్సిటీ సెమినార్ హాల్లో ‘విద్యా వృత్తి వ్యక్తిత్వం‘ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్వ విద్యాలయంలో చదివిన పూర్వ



## మహిళా పోగొట్టుకున్న హేండ్ బ్యాగ్ ఉద్యోగి కి దొరకగా దానిని ఆమెకి అందజేత

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 18..** పెద్దాపురం పట్టణానికి చెందిన పడాల అరుణ అనే మహిళ కాకినాడ వస్తూ మాధవపట్నం వద్ద తన హేండ్ బ్యాగ్ పోగొట్టుకున్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖా డిప్యూటీ కమిషనర్ కార్యాలయం లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం చేస్తున్న ఎంవిఎస్ ప్రసాద్ కు దొరకడంతో దానిలోని అడ్రస్ లోని చరవాణి ద్వారా ఆమెకు కాల్ చేసి ఆ బ్యాగ్ ని తన పై అధికారి అయిన దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ డివిఎల్వి రమేష్ బాబు చేతుల మీదుగా బాధితురాలికి అందించారు. బ్యాగులో రూ.50వేల రూపాయలు నగదు, ముఖ్యమైన డాక్యుమెంట్లు వున్నాయి.బ్యాగులోనే తన ఫోన్ కూడా ఉండడంతో వేరే ఫోన్ నుండి ఫోన్ చేసినా బ్యాగ్ దొరికిన దేవాదాయ శాఖ ఉద్యోగి మూగవాడు కావడంతో మహిళ ఖంగారు పడ్డారు..నిజాయితీగాఆ బ్యాగ్ అందించిన ఉద్యోగిని డీసీ రమేష్ బాబు, దేవాదాయ శాఖ అధికారులు ఉద్యోగులు అభినందించారు.

## ఎండోమెంట్ డీసీ కార్యాలయంలో స్వచ్ఛ భారత్



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 18..** కాకినాడ దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ కార్యాలయం లో శనివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డీ.సీ.డీఎల్వి రమేష్ బాబు ఆధ్వర్యంలో ఆశాఖ ఉద్యోగులతో డీసీ రమేష్ బాబు పరిసరాల పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కార్యాలయం ఆవరణలో చెత్తను పరిశుభ్రం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఆరోగ్యం మనచేతుల్లో ఉందని, నివసిస్తున్న ఇంటి పరిసరాలు, కార్యాలయంను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాలపై అవగాహన



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 18..** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా జగ్గంపేట అగ్నిమాపక కేంద్రంలో ఐదవ రోజు కార్యక్రమంలో భాగంగా అగ్నిమాపక కేంద్రం నుండి అగ్నిమాపక అధికారి, సిబ్బంది, వాహనంతో బయలుదేరి జోగేశ్వరి గ్యాస్ ఏజెన్సీ ,హెచ్ పి పెట్రోల్ బంక్ ,దేవి ఫిషరీస్ వద్ద అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు పై అవగాహన కల్పించి అగ్ని ప్రమాదాలు ఏర్పడినప్పుడు వాటిని ఎలా నివారించాలో డెమో చేసి చూపించడం జరిగినది.అనంతరం ఆయా ప్రాంతాలలో కరపత్రాలను పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఫైర్ ఆఫీసర్ అర్ చంద్ర శేఖర్ ,పి శ్రీనివాస రావు ,కె వి వి శేఖర్ ,డి నానాజీ ,ఎన్ వి వి ఎస్ నారాయణ ,ఎం సురేష్ డి వెంకటేష్ పాల్గొన్నారు

# గురుకుల పాఠశాలలో కలెక్టర్ మహేష్ కుమార్



**ముమ్మిడివరం,( మనసులో మాట) ఏప్రిల్ 18:** కోనసీమ వంటి అధిక వర్షపాతం మరియు తేమ ఉన్న ప్రాంతాల్లో ఆక్వా ప్రాన్ పద్ధతి గురుకుల పాఠశాలలకు అత్యంత అనువైనదని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు శనివారం మండల పరిధిలోని తానే లంక సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్మిస్తున్న ఆక్వా ప్రాన్ విధానంలో నీటిని మలాన్ని విడదీసి నీటిని శుద్ధి చేసే ప్లాంట్ నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ కోనసీమ ప్రాంతంలోని విద్యార్థిని విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న గురుకుల పాఠశాలల్లో సెప్టిక్ ట్యాంకులు త్వరగా నిండిపోవడం అనేది ఒక ప్రధాన సమస్యగా మారిం దన్నారు దీనికి ప్రధాన కారణం మరుగుదొడ్ల నుండి వచ్చే వ్యర్థాలతో పాటు విపరీతమైన నీరు కూడా ట్యాంకులోకి చేరడం కారణమన్నారు. సెప్టిక్ ట్యాంకులోకి వెళ్లే నీటిని మధ్యలోనే మళ్లించి, మలాన్ని విడదీసి నీటిని శుద్ధి చేసి మొక్కలకు పంపే ఈ ఆధునిక ఆక్వా ప్రాన్ విధానంలో 11 యూనిట్ల ను రూ కోటి 10 లక్షలతో నిర్మిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ మురికి నీటి విభజన చేసిన పిదప మలాన్ని సెపరేట్గా విడదీసి ట్యాంకులకు మళ్లించి సేంద్రియ ఎరువుగా మార్చ డం జరుగుతుందన్నారు. దీనిని నేరుగా మొక్కలకు వాడుకోవచ్చునన్నారు నీటిని ఆర్వో ద్వారా శుద్ధి చేసి ప్రాంగణంలో మొక్కల పెంపకానికి వినియోగిస్తార న్నారు.అత్యంత సహ జ మైన మరియు ఖర్చు తక్కువ విధానం సెప్టిక్ ట్యాంకును తరచుగా ఖాళీ చేయాల్సిన అవసరం ఉం డదన్నారు.సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ కోసం చేసే ఖర్చు తగ్గుతుందన్నారు.దోమలు వ్యాప్తి లేకుండా పర్యా వరణానికి మేలు చేస్తుంద న్నారు గురుకులంలో ఆవరణలోని మొక్కలకు ప్రత్యేకంగా మంచి నీటిని వాడాల్సిన పనిలేదన్నారు. దీనివల్ల క్యాంపస్ పచ్చద నంతో నిండి ఉండే ఉండ టమే కాకుండా ఆరోగ్యకర మైన వాతావరణం ఏర్పడు తుందన్నారు. అనంతరం ముమ్మిడివరం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించి మాట్లాడుతూ నాడు నేడు పనులను పూర్తి చేయాలని ఆదేశించారు పారిశుద్ధ్యన్ని మరింత మెరుగుపరచాలని ఆదేశిం చారు సామాజిక ఆరోగ్య కేంద్రం నవీకరణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు ఈ కార్యక్ర మంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ ఏవీఎస్ రాజన్, డి సి హెచ్ ఎస్ కార్తీక్, డి ఈ లు రాంప్రసాద్, రాజేంద్ర సుబ్బరాజు పాల్గొన్నారు

# నగరాన్ని శుభ్రంగా అందంగా తీర్చిదిద్దడానికే ఫ్లెక్సీలు బ్యానర్లు తొలగింపు

### – కాకినాడ కమిషనర్ ఎన్ వి వి సత్యనారాయణ



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 18..** కాకినాడ నగరాన్ని శుభ్రంగా, అందంగా తీర్చిదిద్దడంలో భాగంగా ఫ్లెక్సీలు, బ్యానర్లు పూర్తిగా తొలగించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు. శనివారం ఆయన నగరంలో విస్తృత పర్యటన నిర్వహించి నిర్వహణ పారిశుద్యం తొలగింపు పనులను పరిశీలించారు. టూ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద నుంచి జగన్నాథపురం వంతెన వరకు ప్రధాన రహదారి పై పర్యటించిన కమిషనర్, రోడ్డు కి ఇరువైపులా అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించే పనులను ఆయన పరిశీలించారు. నగర సుందరీకరణకు ఆటంకం కలిగిస్తున్న ఫ్లెక్సీలు, బ్యానర్లను పూర్తిగా తొలగించాలని అధికారులకు ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కాకినాడను ఫ్లెక్సీ రహిత నగరం గా అభివృద్ధి చేసే దిశగా చర్యలు వేగవంతం చేస్తున్నామని తెలిపారు. అనుమతి లేకుండా ఏర్పాటు చేసే ఫ్లెక్సీలపై కఠిన చర్యలు తీసుకుంటామని, నియమావళిని ఉల్లంఘించే వారిపై జరిమానాలు విధించడమే కాకుండా, అవసరమైతే చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే నగరం లోని ప్రధాన రహదారులు, కూడళ్ల వద్ద ప్రత్యేక దృష్టి పెట్టి, నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు. ప్రజలు కూడా నగర శుభ్రత, సౌందర్యాన్ని కాపాడే బాధ్యతను గుర్తించి, అనుమతి లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకుండా సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వి చరణ్, ఈఈలు కనకారావు, అర్జున్, డీఈ ఆదినారాయణ, లక్ష్మీనారాయణ, శానిటేషన్ సూపర్వైజర్ రాంబాబు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల మెదడు అభివృద్ధికి తల్లిదండ్రులు దోహదపడాలి

### పెద్దనాపల్లి లో 8వ పోషణ పక్వాడ పాల్గొన్న ఎంపిపి గొల్లపల్లి బుజ్జి



**ఏలేశ్వరం (మనసులో మాట) ఏప్రిల్ 18..** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో ఐసిడిఎస్ ప్రత్తిపాడు ప్రాజెక్ట్ సిడిపిఓ పద్మావతి ఆధ్వర్యంలో 8వ పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏలేశ్వరం మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి హాజరయ్యారు. పెద్దనాపల్లి గ్రామ పంచాయతీ వద్ద నిర్వహించిన ఈ పోషణ పక్వాడ కార్యక్రమంలో గర్భిణీ బాలింతలు ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లల తల్లులకు పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఐసిడిఎస్ అదికారులు అవగాహన కల్పించారు. సూపర్ డాడీ. చిన్నారి తండ్రులను భాగస్వామ్యం, ప్యాకెట్ మరియు సంప్రదాయ చిరుతిల్లు మధ్య తేడా, ఆట బొమ్మల సేకరణద్వారా చిన్నారులను ఉత్తేజంపజేయడం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు.అనంతరం బాలింతలకు పోషక పదార్థాలను అందించారు. పిల్లల పెంపకాలలో తండ్రులు కూడా బాధ్యత వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ చిన్నారులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దే ప్రక్రియ అంగన్వాడి కేంద్రాల ద్వారానే ప్రారంభమవు తుందని తెలిపారు. చిన్నారులకు రెండు సంవత్సరాలు వయస్సు వచ్చేసరికి మెదడు 80 శాతం అభివృద్ధి చెందుతుందని ఆరు సంవత్సరాల వయసు వచ్చేసరికి మెదడు పూర్తిగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చెడు అలవాట్లు స్క్రీన్, టీవీ మొబైల్ ఫోన్లకు మరియు ఐస్క్రీం చక్కెర వంటి పదార్థాలకు వంటి వాటికి దూరంగా ఉంచాలని కోరారు. చిన్నారులు తాత అమ్మమ్మ నాయనమ్మలు మంచి మంచి కథల ద్వారా వాళ్లకు మెదడు అభివృద్ధి ప్రక్రియలో దోహదపడాలని సూచించారు.తమ తమ పిల్లలకు ఇంటి లోపల మరియు బయట ప్రదేశాలలో ఆటలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.దీని ద్వారా శారీరక నైపుణ్యాలు మెరుగుపడతాయని సామాజిక భావోద్వేగా వికాసం పెరుగుతుందన్నారు. మంచి పోషకాలు అందించాలని దీని ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని మెదడు అభివృద్ధికి సహాయపడుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. చిన్నారుల పెంపకాలలో తండ్రిలు కూడా బాధ్యతలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సుంకర సత్తిబాబు, శెట్టి జగవేణి, మల్ల పార్వతయ్య, బుద్ధ చంటిబాబు, బుద్ధ సన్యాసి బాబు, గొల్లపల్లి కృష్ణ, కర్రి చంద్రరావు, భీసెట్టి పసయ్య, అప్పికొండ తాతాజీ, రాపేటి రమణమ్మ, సూపర్వైజర్లు , చక్రవేణి ఐసిడిఎస్ టీచర్ లు, హెల్పర్ లు, పలువురు గర్భిణీలు బాలింతలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.



## మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ ఆధ్వర్యంలో ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు

# ఉపకారవేతనం

**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 18..** ప్రభుత్వ జూనియర్ కళాశాల జగ్గంపేట నందు విద్యాపరంగా ఉత్తమ ప్రతిభ కనబరచిన తొమ్మిది మంది పేద విద్యార్థులకు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కాకినాడ ఆధ్వర్యంలో స్కాలర్షిప్ అందజేయడం జరిగింది. విద్యార్థుల అభివృద్ధి కొరకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా కాకినాడ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారు ఒక్కొక్క విద్యార్థినికి 8000 రూపాయల చొప్పున విద్యార్థులు బ్యాంకు అకౌంట్లో జమ చేయడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కళాశాల ప్రిన్సిపాల్ వేమగిరి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థినిలకు అభినందనలు తెలియజేయడంతో పాటు ఇటువంటి ఉన్నతమైన సామాజిక సేవ చేస్తున్నటువంటి మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కాకినాడ వారిని ప్రత్యేకంగా అభినందిస్తూ వారికి ధన్యవాదాలుతెలియజేశారు. ఇటువంటి కార్యక్రమం వలన విద్యార్థులు అభివృద్ధి మరియు వారి సామాజిక స్థితి మెరుగుదలకు మిక్కిలి ఉపయోగకరం అని అన్నారు. స్కాలర్షిప్ అందుకున్న విద్యార్థులను కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

## పాలచర్ల నాగేంద్ర చౌదరికి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ సత్యవేణి



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 18..** టిడిపి యువ నాయకుడు భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు పాలచర్ల నాగేంద్ర చౌదరి కి టీటీడీ బోర్డు సభ్యుడు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆశీస్సులతో కూటమి ప్రభుత్వం అన్నవరం దేవస్థానం బోర్డు సభ్యుడిగా నియమించిన విషయం అందరికీ తెలిసిందే అప్పటినుండి పలువురు ప్రముఖులు ఆయన కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. జగ్గంపేట ఆయన కార్యాలయంలో పాలచర్ల నాగేంద్ర చౌదరిని ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందించి శు భాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర గ్రీనింగ్ అండ్ డ్యూటీఫికేషన్ డైరెక్టర్ సత్యవేణి గెద్దాడ. ఈ సందర్భంగా సత్యవేణి మాట్లాడుతూ పాలచర్ల నాగేంద్ర చౌదరి కి అన్నవరం దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యుడిగా నియమితులవ్వడం, మా అందరికీ ఆనందంగా ఉందని ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలను చూసి ఆయనకు ఈ పదవి లభించడం జరిగిందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కష్టపడే వారిని గుర్తించి వారికి తగిన గౌరవం ఇస్తారని అది అందరికీ లభిస్తుందని అయితే కొందరికి ముందు కొందరికి వెనక వస్తాయని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలినాటి ధర్మానందకుమారి శాస్త్రి, నకిరెడ్డి సూర్యవతి, గుమ్మల్ల అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజెక్టు వద్ద పనుల కంటే...

# బోటు యజమానుల లాభాలే మంత్రికి ముఖ్యమా?

### - ప్రమాదకరమైన నిర్మాణ ప్రాంతంలోకి పర్యాటకులకు అనుమతివ్వడం వెనుక మర్మమేమిటి?

### - సీపీఎం రంపచోడవరం ప్రాంతీయ కమిటీ కన్వీనర్ మట్ల. వాణిశ్రీ నిలదీత

**రంపచోడవరం (మనసులో మాట) ఏప్రిల్, 18..** పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనుల నేపథ్యంలో నిలిపివేసిన పాపికొండల పర్యాటక బోట్లకు, కేవలం రెండు రోజులు కూడా గడవకముందే హుటాహుటిన అనుమతులు మంజూరు చేయించడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటని సీపీఎం రంపచోడవరం ప్రాంతీయ కమిటీ కన్వీనర్ మట్ల.వాణిశ్రీ ప్రశ్నించారు. బోటు యజమానుల ప్రయోజనాల కోసం మంత్రులు ఇంతలా తాపత్రయపడటం వెనుక ఉన్న అసలు కారణాలను ప్రజలకు వివరించాలని ఆమె డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రుల తీరుపై పలు కీలక ప్రశ్నలు సంధించారు.



పోలవరం ప్రాజెక్టు ప్రస్తుతం అత్యంత కీలకమైన నిర్మాణ దశలో ఉంది. ఇది నిషేధిత ప్రాంతం. కాఫర్ డ్యామ్ ప్రాంతం వైపు పర్యాటక వాహనాలను అనుమతించడం అంటే ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమే. అక్కడ ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత వహించేది ఎవరు...? పర్యాటకుల భద్రత కంటే బోటు యజమానుల ఆదాయమే మంత్రికి ముఖ్యామా...?రెండ్రోజులకే ఇంత ఆవేదన ఎందుకు? బోట్లు కేవలం రెండు రోజులు ఆగినంత మాత్రాన కొంపలు మునిగిపోయినట్లుగా మంత్రులు స్పందించడం హాస్యాస్పదంగా ఉంది. పర్యాటకులకు బోటింగ్ పాయింట్ వద్ద కనీస సౌకర్యాలు లేక, మరుగుదొడ్లు, తాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నారని అనేక సందర్భంలో పత్రికల్లో కథనాలు వస్తున్నా స్పందించని మంత్రులు, యజమానుల కోసం ఎందుకు ఉరుకులు పరుగులు పెడుతున్నారు?

పర్యాటకం పేరుతో గిరిజన ప్రాంతాల్లో పర్యాటకుల నుంచి వేల రూపాయలు వసూలు చేస్తూ సాగుతున్న దోపిడీని అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైంది. బయటి వ్యక్తులు లబ్ధి పొందుతుంటే అండగా నిలుస్తున్న మంత్రులు, స్థానిక గిరిజనుల ఉపాధిని ఎందుకు పట్టించుకోవడం లేదు?

రాష్ట్రంలోనే అత్యంత కీలకమైన ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతంలో వాహనాల రాకపోకలు పనులకు ఆటంకం కలిగిస్తాయని తెలిసి కూడా అనుమతులు ఇవ్వడం పాలనాపరమైన వైఫల్యానికి నిదర్శనం.

పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు పర్యాటకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని నిర్మాణ ప్రాంతంలో వాహనాల రాకపోకలను తక్షణమే నిలిపివేయాలనీ ఆమె డిమాండ్ చేశారు.

జిల్లా కలెక్టర్, పర్యాటక శాఖ అధికారులు పునరాలోచన చేసి, నిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకోవాలనీ ఆమె కోరారు.

బోటింగ్ పాయింట్ల వద్ద పర్యాటకులకు కనీస సౌకర్యాలు కల్పించాలి మరియు అధిక ధరల దోపిడీని అరికట్టాలనీ ఆమె డిమాండ్ చేశారు.

ప్రభుత్వం మొండిగా వ్యవహరించి పర్యాటకుల ప్రాణాలను పణంగా పెట్టొద్దని ఆమె కోరారు.

# ప్రయాణికుల సౌకర్యాల కల్పనలో ఎంపీ ఉదయ్ అభినందనీయులు - అడబాల



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 18..** కాకినాడ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని కీలకమైన సమస్యలను పార్లమెంట్లో ప్రతిరోజు ప్రస్తావించడమే గాక రైలు ప్రయాణికుల సౌలభ్యం కోసం పలు సౌకర్యాలను సమకూరుస్తున్న ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ అభినందనీయులని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం రమణయ్యపేటలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. నియోజకవర్గ ప్రజల నుంచి వినతులు స్వీకరించి వారి సమస్యలు తీర్చడానికి ప్రాధాన్యత ఇవ్వాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సూచనలను తూచా తప్పకుండా కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ పాటిస్తూ ప్రజాభిమానాన్ని పొందుతున్నారని అన్నారు. కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్ ను అమృత్ భారత్ స్టేషన్ పథకంలో రూ. 23 కోట్లతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. టౌన్ రైల్వే స్టేషన్ లో ప్రయాణికుల సౌలభ్యం కోసం శీతల విశ్రాంతి గదిని కూడా సమకూర్చారని అన్నారు. రైల్వే ఉద్యోగుల, విశ్రాంతి ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణకు గాను ఆసుపత్రిను కూడా టౌన్ రైల్వే స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేశారని అన్నారు. అదేవిధంగా రాజమండ్రి కి మెమో ఎక్స్ప్రెస్, హైదరాబాద్ మైసబ్, రాజస్థాన్లోని హిసార్ ప్రాంతాలకు ప్రతిరోజు సర్వీసులు నడిపేందుకు విశేష కృషి చేశారని అన్నారు. కాకినాడ, లింగంపల్లి మధ్య వారానికి మూడు రోజులు నడుస్తున్న కోకనాడ ఎక్స్ప్రెస్ ను ప్రతిరోజు నడిపేందుకు గాను ఎంపీ పలుమార్లు రైల్వే శాఖ మంత్రిని కలిసి విన్నవించడంతో రైల్వే శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని అన్నారు. కాకినాడ పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికైన నాటినుండి నేటి వరకు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ అభినందనీయులని అడబాల తెలిపారు.

# ఉపాధి హామీ శ్రామికులకు మజ్జిగ పంపిణీ చేసిన ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి



**ఏలేశ్వరం (మనసులో మాట) ఏప్రిల్ 18..** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలంలో యం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ పథకంలో పనులు చేపడుతున్న ఉపాధి శ్రామికులకు ఏలేశ్వరం మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి మజ్జిగ శనివారం పంపిణీ చేశారు. వేసవి తాపానికి ఉప శమనంగా పెద్దనాపల్లి, యర్రవరం, పేరవరం, రమణయ్యపేట గ్రామంలో పనులు నిర్వహిస్తున్న ఉపాధి శ్రామికులకు ఈ మజ్జిగ పంపిణీ చేపట్టారు. వేసవి కాలం లో పనులు చేపడుతున్న శ్రామికులు వేసవి తపానికి తట్టుకోలేక సొమ్మాచిల్లుతున్నారని అందుకే ఈ పనులు చేస్తున్న శ్రామికులు వేసకాలం లో తగిన జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా పని సమయాలలో తలకి ఎండ నుంచి రక్షణ ఏర్పరచు కోవాలని తెలిపారు. సుమారు రోజుకు ఐదు లీటర్లు మంచినీటిని తీసుకోవాలని దీని ద్వారా శరీరము డిహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటుందని తెలిపారు. పని సమయంలో చెవులలో దూదిని పెట్టుకోవాలని దీని ద్వారా అడగాల్పుల భారిన పడకుండా ఉండొచ్చని ఆయన అన్నారు. ఉపాధి శ్రామికుల పట్ల శ్రద్ధ వహిస్తున్న గొల్లపల్లి బుజ్జికి పలువురు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామరాజు వర్మ, ఏ పి ఓ, నాయకులు సుంకర సత్తిబాబు, ఇజ్జనగిరి ప్రసాద్, బస్వా ప్రసాద్, వైరాల కనకారావు, చల్లా రాజారావు గంగిరెడ్ల మణికంత, ఆయా గ్రామాల పంచాయతీ అభివృద్ధి అధికారులు, కూటమి పార్టీ శ్రేణులు, పాల్గొన్నారు.



### ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత దగ్గర చేసే కార్యక్రమమే

# ప్రజా దర్బార్

### - ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**కొత్తపేట (మనసులో మాట )ఏప్రిల్ 18..** ఆలమూరు గ్రామంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొని ప్రజల సమస్యలను నేరుగా వినిపించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి అధికారి బాధ్యతతో, పారదర్శకంగా పని చేస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తే ప్రజల సమస్యలకు సమగ్ర పరిష్కారం లభిస్తుందని అన్నారు. ప్రభుత్వం ప్రజలకు మరింత దగ్గరగా ఉండాలని, వారి అవసరాలు, సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వెంటనే చర్యలు తీసుకోవాలనే సంకల్పంతోనే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.
కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా ప్రజలతో మమేకమై వారి నుంచి వినతులు, అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మొత్తం 32 వినతులు స్వీకరించబడినట్లు అధికారులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

### మహిళా బిల్లు వీగిపోవడానికి కారణం

# బిజెపి ప్రభుత్వమే - రుద్రరాజు

### మహిళా బిల్లు ముసుగులో భారత ముఖచిత్రాన్ని మార్చే కుట్ర



**రాజోలు ఏప్రిల్ 18 మనసులోమాట:** మహిళా రిజర్వేషన్ల బిల్లు అమలుకు 131 వ రాజ్యాంగ సవరణ బిల్లును నిన్న పార్లమెంట్లో ప్రవేశపెట్టి వీగిపోవడానికి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కారణమని రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సభ్యులు రుద్రరాజు గోపాలకృష్ణరాజు ఆరోపించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలంలోని లక్కవరంలో గ్రామంలో శనివారం ఆయన మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు 2023లోనే కాంగ్రెస్ తో సహా అన్ని పార్టీలు ఆమోదం తెలిపిందని అన్నారు. 33% మహిళలకు రిజర్వేషన్లు కల్పించే బిల్లు ఒక్కటే పెట్టి ఉంటే ఇండియా కూటమి లోని అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించేవి అని అన్నారు. మహిళా బిల్లు ముసుగులో భారత ఎన్నికల ముఖచిత్రాన్ని మార్చే కుట్రకు కేంద్ర ప్రభుత్వం తెరలేపిందని ఇది దేశ వ్యతిరేక చర్య అని ధ్వజమెత్తారు. డీ లిమిటేషన్ బిల్లును కూడా పొందుపరిచి లబ్ధి పొందాలని బిజెపి ప్రభుత్వం ప్రయత్నించడం దురదృష్టకరం అని, బిజెపి ప్రభుత్వం కుతంత్రాలను ఇండియా కూటమి ఎండగట్టిందని అన్నారు. దక్షినాది రాష్ట్రాలలో బిజెపి ప్రభుత్వాలు లేకపోవడం వల్ల ఆ రాష్ట్రాలను చిన్నచూపు చూడాలనే ఉద్దేశంతో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన డి లిమిటేషన్ బిల్లును విపక్ష నేతలు అందరూ ఏకగ్రీవంగా వ్యతిరేకించారని ఆయన అన్నారు. మహిళలకు 33 % రిజర్వేషన్లను కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందుంటుందని అన్నారు. బిల్లును వ్యతిరేకించడానికి కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ చేసిన కృషి ఫలించిందని గోపాలకృష్ణరాజు అన్నారు.

### పరిసరాల పరిశుభ్రతతో పాటు, జలవనరులను కాపాడుకోవడమే

# మన ప్రధాన లక్ష్యంగా..



**అమలాపురం( మనసులోమాట) ఏప్రిల్ 18:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర సంకల్పంలో భాగంగా, మన పరిసరాల పరిశుభ్రతతో పాటు, మన జీవనాధారమైన జలవనరులను కాపాడుకోవడమే ప్రధాన లక్ష్యంగా పరిశు భ్రత జలవనురుల సంరక్షణ కార్యక్రమాలు ప్రజా భాగస్వామ్యంతో నిర్వహించుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. శనివారం స్థానిక చంద్రబాబు నాయుడు మున్సిపల్ పార్కు నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర జలహారతి కార్యక్రమాలను స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, మున్సి పల్ కమిషనర్ వి.నిర్మల్ కుమార్ లు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నీటి సంరక్షణ, పరిశుభ్రత మరియు పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుని బాధ్యత అన్నారు అదే విధంగా, గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉండేలా, నీటి వనరులను కాపాడేలా ఈ కార్యక్రమం ముఖ్యమైన సందేశాన్ని సమాజానికి అందిస్తుందన్నారు. అందువల్ల ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత, మహిళా సంఘాలు, స్వ చ్ఛంద సంస్థలు అందరూ కలసికట్టుగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని అంకితభావం చిత్తశుద్ధితో విజయవంతం చేస్తూ జిల్లాకు ప్రధమ ర్యాంకును తీసుకుని రావాలన్నారు. కోనసీమ జిల్లా అభివృద్ధి, ఆరోగ్యకరమైన జీవన విధానం కోసం పరిశు భ్రత, నీటి సంరక్షణపై ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేద్దామని స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. కాలువలు మరియు నదుల వద్ద జలహారతి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి నీటి బొట్టును ఒడిసి పడుతూ నీటి విలువను గుర్తించి, జలవనరులను కలుషితం చేయకుండా కాపాడాలన్నా రు. స్వచ్ఛాంధ్ర శ్రమదానం ద్వారా ప్రతి గ్రామంలోనూ, పట్టణంలోనూ ఉన్న మురుగు కాలువల పూడికతీత, బహిరంగ ప్రదేశాల్లో చెత్త తొలగింపు వంటి పనులను సామూహికంగా చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం కేవలం ప్రభుత్వానిది మాత్రమే కాదని ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. స్వ చ్ఛంద సంస్థలు, యువత, మరియు మహిళా సంఘాలు చురుగ్గా పాల్గొని తమ వంతు సహకారాన్ని అందించారన్నారు. పరిశుభ్రమైన పరిసరాలను సురక్షితమైన జలవనరులను రేపటి తరానికి ఇచ్చే నిజమైన ఆస్తి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన, పరిశుభ్రమైన జిల్లాగా తీర్చిదిద్దేందుకు జిల్లా ప్రజానీకం కట్టుబడి ఉండాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఆనంద రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'స్వర్ణాంధ్ర 2047' దార్శనికత లో భాగంగా, ప్రతి నెల మూడో శనివారం 'స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం జరుగుతోం దన్నారు. జలధార - జల హారతి థీమ్‌తో జల సంరక్షణపై దృష్టి సారించి, వర్షాల సమయంలో నీటిని నిల్వ చేసి, ఆ తర్వాత అవసరాలకు పంపిణీ చేయాలన్నారు. నీటి కాలుష్యం మూలంగా క్యాన్సరు కిడ్నీ లివర్ వ్యాధులు ప్రబలుతు న్నాయని వీటి నివారణకై చర్యలు బలోపేతం చేయాలన్నారు. ఈ కార్య క్రమాన్ని ప్రజా ఉద్యమంగా మలచి, సాగునీటి సంఘాలు, స్థాని కులు, అధికారులు సమిష్టిగా పాల్గొని జలవనరుల శాఖ లక్ష్యాలను చేరుకోవాల న్నారు. మన జిల్లాలో ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించి, స్వచ్ఛమైన, సుసంపన్న మైన జిల్లాగా కోనసీమ జిల్లాను తీర్చి దిద్దడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల న్నారు. అనంతరంమున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ మాట్లాడుతూ జల సంరక్షణలో భాగంగా ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంట నిర్మించాలని, డ్రైనేజీ వ్యవస్థను పరిశుభ్రంగా నిర్వహించు కోవాలని జలధార జలహారతి కార్యక్రమంలో భాగంగా పార్కు నందు గల సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు వద్ద జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు అముడా చైర్మన్ జల హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కలశం సెంటర్ నందు డ్రైనేజీ స్థితిగతు లను మున్సిపల్ అధికా రులతో కలిసి పరిశీలించి డ్రైనేజీ లో మురుగునీరు పారే విధానాలపై తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్ర మంలో స్థానిక వార్డు మెంబర్లు తాహసిల్దార్ వి దివాకర్ స్థానిక ప్రజాప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

# అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర



**రంపచోడవరం (మనసులో మాట), ఏప్రిల్ 18:** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా ప్రతి మూడవ శనివారం ఈ యొక్క కార్యక్రమాన్ని మన అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రం లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి. మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో, మొక్కలు నాటడం, పచ్చ ధనం పరిశుభ్రత,పారిశుధ్య నిర్మూలన, అవగాహనా కార్యక్రమం వంటివి జరుపుకుంటున్నమని అడ్డతీగల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మహేష్ రెడ్డి మాట్లాడుతూ జలధార జల హారతి థీముతో ఈ కార్యక్రమంను నిర్వహిస్తున్నామని అన్నారు. అలాగే నీటి ఆవశ్యకతను నిర్వహించడంలో మనం తీసుకోవలసిన బాధ్యతను వివరించారు. అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి నెల మూడవ శనివారం ప్రభుత్వ ఆదేశాలు పాటిస్తు, ఉన్నత అధికారులు ఆదేశాలు మేరకు ప్రతినెల అనేక కార్యక్రమంలు చేపడుతున్నామని, అందులో ప్రతేకంగా స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛంద కార్యక్రమం ఒకటని మహేష్ రెడ్డి అన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు చేపట్టిన ఈ కార్యక్రమం గవర్నమెంట్ డిపార్ట్మెంట్స్ అన్ని తుచ తప్పక నిర్వహిస్తున్నాయని ఈ సందర్భంగా చెప్పారు. మన హాస్పిటల్ లో ప్రతి ఒక్కరు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని మన పరిసరాలు శుభ్రంగా ఉండేటట్లు చూసుకునే బాధ్యత మన అందరికి ఉందని ఈ సందర్భంగా చెప్పారు. అలాగే ఈ సందర్భంగా హాస్పిటల్ స్టాఫ్, డాక్టర్స్ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్స్, స్టాఫ్, శానిటేషన్ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలకు తుమ్మలపల్లి రమేష్ పరామర్శ



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 18..** జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం గోనేడ గ్రామంలో నీలం సురేంద్ర ను పరామర్శించిన జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. నీలం సురేంద్ర పెద్దమ్మ, అలాగే నీలం రామన్నదొర సతీమణి ఇటీవల స్వర్గస్తులయ్యారు. ఈ సందర్భంగా ఈ రోజు వారి స్వగృహంలో నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం వారి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట టౌన్ పద్మనాభ నగర్‌కు చెందిన పవన్ కళ్యాణ్ అభిమాని రాయి చక్రవర్తి ఇటీవల రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడంతో, ఈరోజు వారి స్వగృహంలో నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమానికి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రాయి చక్రవర్తి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
ఈ కార్యక్రమంలో సూరంపాలెం బాలు, జగ్గంపేట టౌన్ అధ్యక్షులు గవర సుధాకర్, రాయి సాయి, మాదారపు వీరబాబు, అవిడిశెట్టి సూర్యచంద్ర, స్వామి, సతీష్, కొలమూరు బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



# మండుటెండలో గ్యాస్ కోసం మహిళలు, వృద్ధులు నిరీక్షణ

**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 18..** జగ్గంపేట మండలం వెంగయమ్మాపురం మల్లిసాల గ్రామాల్లో నిత్యవసర వస్తువులలో ఒకటైన గ్యాస్ కోసం మహిళలకు వృద్ధులకు నిరీక్షణ తప్పట్లేదని ఆ ప్రాంత వినియోగదారుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనివారం ఉదయం నుండి గ్రామంలో గ్యాస్ బండలను వినియోగదారులకు అందజేస్తారని గత మార్చి 8వ తేదీన బుక్ చేసిన వారికి ఈరోజు డోర్ డెలివరీ చేస్తామని తెలపడంతో వారు ఏ సమయానికి రాకపోయేసరికి ఈ బండలను తీసుకుని ఆర్ అండ్ బి రహదారి పక్కన ఎండను సైతం లెక్కచేయకుండా మహిళలు పెద్ద ఎత్తున గ్యాస్ బండ కోసం ఎదురు చూడటం జరిగింది అంతేకాక గ్యాస్ సరఫరా చేసే వ్యాన్లు ఆటోలు నేటికీ ఇంటికి తీసుకు వెళ్లకుండా గ్యాస్ పాయింట్ దగ్గరే అందజేసి వెళ్ళిపోతున్నారని దీనితో గ్యాస్ కోసం చూస్తున్నవారు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వినియోగదారులు వాపోయారు. ఇప్పటికే గ్యాస్ సరఫరాలో పూర్తిగా జాప్యం అయిందని దానివల్ల వినియోగదారులు గ్యాస్ కోసం వెంపర్లాడుతూ గ్యాస్ ఏజెన్సీల వద్దకు వెళ్లి గ్యాస్ కోసం పడిగాపులు పడుతున్నట్లు తెలిపారు. బుక్ చేసిన గ్యాస్ బండ్లకు నేరుగా వినియోగదారుల ఇంటికి చేరేలా స్థానిక అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరుతున్నారు.


## కాకినాడ పరిసర ప్రాంత ప్రజలకు ఒక శుభవార్త...

### మీరు ఇప్పుడు గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారా...?

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 18..** కాకినాడలోని లక్ష్మీ అడ్వాన్స్ ప్రివెంట్ కార్డియాలజీ నందు సూది కాని కత్తి గాని ఉపయోగించకుండా అధునాతన పద్ధతిలో ఈ ఈ సి పి ( ఈ ఈ సి పి ) థెరపీ ద్వారా, సహజంగా రక్తనాళాలను ఏర్పాటు అవేటట్టు చేసే పద్ధతి అని శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ పద్ధతి లో నొప్పిగాని , ఏ విధమైన సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా , సురక్షితంగా ట్రీట్మెంట్ చేస్తున్నారు. ఈ ఈ సిపి పద్ధతిని నాచురల్ బైపాస్ సర్జరీ అని పిలుస్తారు. ఎవరు ఈ పద్ధతిని చేపించు కోవడానికి అర్హులు అని ఆలోచిస్తే హార్ట్ ఎటాక్ వచ్చిన వాళ్ళు, స్టంట్ వేపించు కోవాలను కునేవాళ్ల బైపాస్ అది చేయిపించు కోవాలనుకునే వాళు ముందుగానే స్టంట్ వేయించుకున్న వాళ్లు, , ఒకసారి స్టంట్ వేయించుకున్న తర్వాత , మళ్లీ నొప్పితో బాధపడుతూ, తిరిగి మరో స్టంట్ వెయ్యాలి అని డాక్టర్ చెప్పినప్పుడు. , ఇంకా స్టంట్ వేపించు కోవాల్సిన అవసరం లేకుండా , ఈ సిపి తెరపి చెయ్యపించుకుంటే, ఇంకా స్టంట్ తో అవసరం లేదు. ఒక్కసారి బైపాస్ సర్జరీ అయిన తర్వాత, కొన్ని కారణాల వలన మళ్ళీ గుండె నొప్పి వచ్చిన , ఈసీపీ పద్ధతి ద్వారా ట్రీట్మెంట్ చేపించు కోవచ్చును. కరోనా వ్యాక్సిన్ వేపించుకున్న వాళ్లు, ముందు జాగ్రత్తగా , హార్ట్ ఎటాక్ రాకుండా ముందుగానే ప్రివెంటివ్ గా చేయిపించు కోవచ్చును. ఈ పద్ధతిలో ఏ విధమైన సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. హాస్పటల్లో ఎడ్మిట్ అవ్వాల్సిన అవసరం లేదు. ఇది నాన్ ఇన్వేసే పద్ధతి కాబట్టి, ఏ విధమైన సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. ఇది చాలా సురక్షితమైన పద్ధతి. ఇక్కడ మేము ఏ విధమైన మందులు ఇవ్వము. దయచేసి గుండె వ్యాధిగ్రస్తులకు ఈ సమాచారము అందించవలసిందిగా కోరుచున్నాము. మీకు కావాల్సిన వివరములు కొరకు ఈ క్రింది అడ్రస్ కు సంప్రదించ వలసిందిగా కోరుచున్నాను. లక్ష్మీ అడ్వాన్స్ ప్రివెంటు కార్డియాలజీ సెంటర్ లక్ష్మీ నిలయం, బాలాజీ ఎంక్లేవ్ ఎదురుగా, కర్ణం గారి జంక్షన్ దగ్గరలో, నరసన్న నగర్, కాకినాడ మొబైల్ నెంబర్ లు 7396244389 8333846459కాల్ చేసి తెలుసుకో గలరని వివరించారు.


## బడుగువానిలంకలో రిలయన్స్ ఆధ్వర్యంలో

# రూ.63.80 కోట్లతో గ్రోయన్ల నిర్మాణం

### - గ్రోయన్ల నిర్మాణంతో నదీ కోతకు అడ్డుకట్ట - కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**కొత్తపేట మనసులో మాట ఏప్రిల్ 18..** బడుగువానిలంక గ్రామంలో గౌతమీ నదిలో రిలయన్స్ పైప్లైన్ ఇండియా లిమిటెడ్ రూ.63.80 కోట్లతో చేపట్టిన నాలుగు గ్రోయన్ల నిర్మాణానికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కొత్తపేట జనసేన ఇన్చార్జి బండారు శ్రీనివాస్ తో కలిసి శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగువానిలంక గ్రామంలో రిలయన్స్ కంపెనీ వారిచే పైప్లైన్ రక్షణ చర్యలు చేపట్టడంతో పాటు, నదీ కోత నివారణ కోసం ఈ పనులు చేపట్టడం జరిగిందన్నారు. నదీ పాతానికి గురవుతున్న రైతుల భూముల పరిరక్షణ కోసం గ్రోయన్ల నిర్మాణంతో రక్షణ గట్లు పటిష్టపరిచే చర్యలు చేపడుతున్నామన్నారు. ఐఐటి మద్రాస్ చేత గ్రోయిన్ల డిజైన్లను పరిశీలింపచేసినట్లు తెలిపారు. గోదావరి నది దాటుతున్న పైప్లైన్ ని దెబ్బతినకుండా ప్రతిష్టపరుచుకోవడం కోసం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నది వేగంగా ప్రవహించినపుడు రైతుల భూములు ఒడ్డులు విరిగిపోయి నదీపాతానికి గురవుతున్నాయని, గతంలో గట్టు నిర్మించినా పూర్తిగా నదీపాతాన్ని నివారించలేకపోయిందన్నారు. ఈ సమస్యపై మరింత లోతుగా ఆలోచించి నాలుగు గ్రోయిన్లను పొడవుగా గోదావరిలోకి నిర్మించడానికి నిర్ణయించడం జరిగిందన్నారు. రిలయన్స్ గ్యాస్ పైప్ లైన్ తాళ్ళరేవు నుంచి మొదలుకొని గుజరాత్ వరకు వెళ్తుందన్నారు. గోదావరి వరద నీరు వేగంగా వచ్చినప్పుడు లంక భూములు దెబ్బతినడమే కాకుండా, ఈ పైప్ లైన్ సైతం దెబ్బతినే అవకాశం ఉందన్నారు. గోదావరి తీరంలో ఈ పైప్లైన్ దెబ్బతింటే మొత్తం గ్యాస్ సరఫరాయే ఆగిపోయే పరిస్థితి ఉందన్నారు. దీన్ని గమనించి వరదలు రాకముందే తక్షణ రక్షణ చర్యలు తీసుకోవాలని, దాన్ని కాపాడుకోవడం కోసం అత్యవసరంగా ఈ పనులు ప్రారంభించాలని రిలయన్స్ సంస్థ ఈ పనులు ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. బడుగువానిలంకకు చెందిన రైతులు ఎప్పటినుంచో నదీకోతను నివారించాలని కోరుతున్నారని, దానికి తగ్గట్టుగా గ్రోయన్ల నిర్మాణం జరుగుతుందన్నారు. గతంలో గట్లు నిర్మించినప్పుడు లోటుపాట్లు జరిగాయని, అప్పట్లో నాణ్యతతో కూడిన పనులు జరగలేదని, అందుకే వరద ప్రభావానికి గురై అవన్నీ దెబ్బతిన్నాయని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తన దృష్టికి స్థానికులు తీసుకురావడం జరిగిందన్నారు. ఇప్పటి పనులు ఏమాత్రం రాజీ లేకుండా నాణ్యతతో కూడి, ఎక్కడ లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆయన అధికారులను ఆదేశించారు. రిలయన్స్ పైప్ లైన్ ఇండియా లిమిటెడ్ ద్వారా ఈ పనులు చేపడుతూ ఉన్నందుకు అభినందిస్తున్నానన్నారు. రైతులందరికీ ఈ కార్యక్రమం ద్వారా మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ భూతాన్ని తరిమేస్తేనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం

### జలవనరుల సంరక్షణలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలి - ఆలమూరులో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్రలో ఎమ్మెల్యే బండారు




**కొత్తపేట, (మనసులో మాట )ఏప్రిల్ 18 ..** పర్యావరణాన్ని పరిరక్షించాలంటే జలవనరులను కాపాడుకోవాలని, ప్లాస్టిక్ భూతాన్ని తరిమేయాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. శనివారం ఎమ్మెల్యే బండారు, జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ ఆలమూరులో జరిగిన స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానికంగా చెరువు చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం స్వచ్ఛ రథాన్ని ప్రారంభించారు. చెత్త ఇస్తే సరుకులు ఇచ్చే స్వచ్ఛ రథాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం స్వచ్ఛ ప్రతిజ్ఞ నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత, జలవనరుల సంరక్షణపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వందరోజుల ప్రణాళికలో భాగంగా జలధార పేరుతో నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత అంటూ ప్రభుత్వం జలవనరుల పరిరక్షణకు కృషి చేస్తుందన్నారు. ప్రతీ ఒక్కరూ ఈ అంశంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై నరేష్ గ్రామస్తులు పంచాయతీ కార్యాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాపురం మండలం వాలు తిమ్మాపురంలో జలధార జలహారతి



పెద్దాపురం (మనసులో మాట) ఏప్రిల్ 18; పెద్దాపురం మండలం వాలు తిమ్మాపురంలో శనివారం జలధార... జల హారతి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ ప్రారంభించారు. స్థానిక అప్పలరాజు చెరువులో పూడికతీత పనులతో శ్రీకారం చుట్టారు. రాష్ట్ర ప్రభుత్వం జల వనరుల సంరక్షణ కోసం చేపట్టిన పనులను పూర్తి నాణ్యతా ప్రమాణాలతో నిర్వహించాలని కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. కొండపల్లి గ్రామంలో కూడా జలధార కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సూర్యనారాయణ అధ్యక్షతన సామర్లకోట పెద్దాపురం మండలాలకు చెందిన అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. పెద్దాపురం నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష చేశారు. స్వచ్ఛ సంకల్పం, త్రాగునీటి సరఫరా లో కచ్చితంగా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చ. డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్, పెద్దాపురం డివిజనల్ డిడిఓ శ్యామల, సామర్లకోట ఎంపీడీవో హిమామహేశ్వరి, తహశీల్దార్ వెంకటలక్ష్మి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్వామి, ఏఈ గంగాధరం, పెద్దాపురం డిప్యూటీ ఎంపీడీవో శేఖర్ రెడ్డి, ఉపాధి హామీ పథకం ఏపీవో సుదీర్ తదితర అధికారులు పాల్గొన్నారు



# బడి పిలుస్తోంది

## - స్కూల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్

**అనపర్తి (మనసులో మాట)ఏప్రిల్ 18:** అనపర్తి మండలం పేరా రామచంద్రపురం జెడ్ పి పి హెచ్ ఎస్ ఉపాధ్యాయులు, శనివారం జెడ్ పి పి హెచ్ ఎస్ పాఠశాల బడిపిలుస్తోంది, కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గ్రామంలోని 5వ తరగతి ఆ పై తరగతులు చదువుచున్న విద్యార్థుల ఇళ్లకు వెళ్ళి, ప్రభుత్వ పాఠశాలలలో ప్రభుత్వం కల్పిస్తున్న తల్లికివందనం (ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి ఒక్కొక్కరికి 15,000, రూపాయలు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనపథకం ( పోషకాలతో కూడిన ఆహారం, రోజువిడిచి రోజు చిక్కి, రాగి జావ, వారానికి 5 రోజులు బాయిల్డ్ మరియు ఫ్రైడ్ ఎగ్స్ ), డా " సర్వేపల్లి రాధాకృష్ణ స్టూడెంట్ కిట్స్(పాఠ్యపుస్తకాలు, నోట్స్, యూనిఫామ్, షూ, బెల్ట్, బ్యాగ్ )వంటి సౌకర్యాలతోబాటుగా, ఐ ఎఫ్ పి స్క్రీన్ లను ఉపయోగిస్తూ, అత్యంత నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యాభోదన ఉంటుందని వివరిస్తూ విద్యార్థులను అడ్మిషన్ చేసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి. రమణ, వెంకటేశ్వరరెడ్డి, పి. లోవరాజు పాల్గొన్నారని ప్రధానోపాధ్యాయులు శీలా జయరాం తెలియజేసారు.

## బడి నుంచి పొలంబడి-ప్రకృతి వ్యవసాయంపై

# విద్యార్థులకు అవగాహన



**కోటనందూరు(మనసులో మాట) ఏప్రిల్ 18..** కోటనందూరులో బడి నుంచి పొలంబడి విద్యార్థులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ జికేఎస్ఎస్ అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు ప్రకృతి వ్యవసాయం, ప్రకృతి వనాలు మరియు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయం రేపటి తరాల మనుగడకు అత్యంత ముఖ్యమని తెలియజేస్తూ, విద్యార్థులను జగన్నాథపురం గ్రామంలోని ఎఫ్ఎం టి యర్ర భవానీ గారి ఏటీఎం మోడల్ ఫీల్డ్‌కు తీసుకెళ్లారు. అక్కడ ఆకుకూరలు, కూరగాయలు, వాటి రకాలు మరియు వాటిలో ఉన్న పోషక విలువలపై ప్రత్యక్షంగా వివరణ ఇచ్చారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఆహారం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని వివరించారు. అదేవిధంగా ద్రవ జీవామృతం తయారీ విధానం మరియు భూమి నుంచి మొక్కలకు పోషకాలు అందించడంలో దాని ప్రాముఖ్యతను వివరించారు. అలాగే పి ఎం డి ఎస్ సీడ్ పెల్లెటైజేషన్ విధానం రైతులకు ఉపయోగకరమని తెలియజేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయులు, ఎఫ్ఎమ్టీలుల, టి ఐపిఆర్ఎస్ మరియు జెండర్ ఇంటెన్స్ నాగలక్ష్మి పాల్గొన్నారు



## పట్టుదలతో పై చదువులు అభ్యసించి

# భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలి

## అత్యధిక మార్కులు సాధించిన పి.ఆర్ జూనియర్, ఒకేషనల్ కాలేజ్ విద్యార్థులను అభినందించిన... కాకినాడ సిటీ శాసనసభ్యుడు వనమాడి కొండబాబు



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 18..** పట్టుదలతో విద్యాభ్యాసం చేసి పై చదువులు అభ్యసించి విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం తోనే భవిష్యత్తులో ఇదే స్ఫూర్తితో మరింత ఉత్తమ ఫలితాలు సాధించాలని కాకినాడ సిటీ శాసనసభ్యుడు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. శనివారం ఇంటర్ ప్రథమ ద్వితీయ తరగతుల్లో అత్యధిక మార్పులు సాధించిన పి.ఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్, పి.ఆర్. ప్రభుత్వ ఒకేషనల్ కాలేజ్ విద్యార్థులను శాసనసభ్యుడు ఆయన క్యాంపు కార్యాలయం నందు కొండబాబు విద్యార్థులను సాలువుతో సత్కరించి స్వీట్లు అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయమని, ఇదే స్ఫూర్తి, పట్టుదలతో పై చదువులు అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని, కూటమి ప్రభుత్వం విద్యకు ప్రథమ ప్రాధాన్యత కల్పించి ప్రభుత్వ కళాశాల హాస్టల్ నందు మౌలిక సదుపాయాలు కల్పించి, పాఠ్యపుస్తకాలు మధ్యాహ్న భోజన పథకం అమలు చేసి విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరుకోవడానికి తోడ్పాటు అందించడం జరుగుతుందని, నేడు కాకినాడ పీఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ మరియు ఒకేషనల్ కాలేజ్ నందు ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ లో 22 మంది విద్యార్థులు, 900 పైగా మార్కులు సాధించగా, ఫస్ట్ ఇయర్ లో 16 మంది విద్యార్థులు 400 పైగా మార్కులు పొంది ఉత్తమ ఫలితాలు సాధించారని అదే విధంగా పి.ఆర్. ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ నందు ఇంటర్ ద్వితీయ పరీక్షలలో 992 మార్కులతో రూప స్టేట్ టాపర్ గా నిలవడంతో పాటు 11 మంది విద్యార్థులు 900 పైగా మార్కులు సాధించారని, ప్రథమ సంవత్సర ఫలితాలలో 450 పైగా మార్కులు 40 మంది విద్యార్థులు సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థులు మాట్లాడుతూ అధ్యాపకులు, తల్లిదండ్రుల సహకారంతోనే ఇది సాధ్యమైందని, భవిష్యత్తులో ఇదే స్ఫూర్తితో మరింత ఉత్తమ ఫలితాలు సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ జ్యోతుల రాంబాబు, ఒకేషనల్ కాలేజ్ ప్రిన్సిపాల్ వడ్డి రాజేంద్రప్రసాద్, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. పి.వి అధ్యాపకులు ప్రేమ కుమారి, సతీష్, శిరోమణి, వినీత, పుష్పలత, శివకృష్ణ, శివ ప్రసాద్, ఉదయ్, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# నా చెట్టు నా భవిష్యత్తు

## జిబిఆర్ ఎన్ఎస్ఎస్ విద్యార్థిని విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమం




**అనపర్తి (మనసులో మాట) ఏప్రిల్ 18:** స్థానిక జి బి ఆర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులు, డిగ్రీ కళాశాల ఆవరణలో, ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ 20 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భగా, ఫౌండేషన్ డే వేడుకలు కళాశాల ఆవరణలో జరిగాయి. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏ మనగా, నా చెట్టు-నా భవిష్యత్తు అనే కార్యక్రమం లో భాగంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థిని విద్యార్థులు సుమారు 30 మొక్కల నాటే కార్యక్రమాన్ని, చేపట్టేరు,చెట్ల యొక్క విశిష్టతను దాని యొక్క ఉపయోగాలను భవిష్యత్తులో మొక్కల ప్రాధాన్యతను తెలియజేస్తూ, మొక్కలకు వాటికి నీళ్లు పోసే కార్యక్రమం చేశారు. ప్రకృతిని సంరక్షించుకోవాలి అనే ఉద్దేశంతో ఈ యొక్క కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి బిఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ పి అబ్బాయి రెడ్డి, జూనియర్ కళాల ప్రిన్సిపల్ పి ఆర్ ఎల్ స్వామి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆనంద్, లైబ్రేరియన్ మూర్తి, మరియు అధ్యాపక అధ్యాపకేత్ర సిబ్బంది ఎన్ఎస్-ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి సమాజంలో మహిళలు ప్రతి విషయం మీద అవగాహన కలిగి ఉండాలి

## - న్యాయవిజ్ఞాన అవగాహన సదస్సు లో జూనియర్ సివిల్ జడ్జ్ ఎల్. గోపీనాథ్ పిలుపు




**కిర్లంపూడి (మనసులో మాట) ఏప్రిల్ 18..** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు కోర్టు లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో పత్తిపాడు కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజాల చిట్టిబాబు అధ్యక్షతన శనివారం న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సుకుప్రత్తిపాడు కోర్టు జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎల్.గోపీనాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ న్యాయవిజ్ఞాన అవగాహన సదస్సు జగపతినగరం పంచాయతీ కార్యాలయ ఆవరణలో జరిగింది .అవగాహన సదస్సులో ప్రత్తిపాడు కోర్టు జూనియర్ సివిల్ జడ్జి ఎల్. గోపీనాథ్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు ప్రతి విషయం మీద అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే బాల్య వివాహాలు చట్టం మీద అవగాహన చేసుకుని అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే వివాహాలు చేయాలని అన్నారు. నేటి యువత డ్రగ్స్ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలనిసూచించారు. క్షణికావేశం ఆవేశంలో తీసుకున్న నిర్ణయం వల్ల సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరగకుండా సమయం, వృధా జరగకుండా రాజి మార్గం ఎంచుకోవాలని అన్నారు. అంతకుముందు సీనియర్ న్యాయవాదులు రాజాల చిట్టిబాబు, ఆడారి సుగుణ, అవసరాలదేవి, ఎల్. బి. ఎస్. కుమార్, బి. అశోక్, బత్తుల రవికుమార్, శివప్రసాద్, అచ్యుత రామారావు తదితరులు మహిళల యొక్క చట్టాల మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎస్సై జి. సతీష్, కిర్లంపూడి ఎండిఓ బి. హరికృష్ణ, జగ్గంపేట సిడిపిఓ ఎం, పూర్ణిమ, పంచాయతీ సిబ్బంది, ఏపిఎం వేదకుమారి, డ్వాక్రా సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాదాల పట్ల

# అప్రమత్తంగా ఉండాలి

**ముమ్మిడివరం(మనసులో మాట ) ఏప్రిల్ 18..** అగ్ని ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక అధికారి ఎస్. నాగేశ్వరరావు పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శనివారం ముమ్మిడివరం మండలం లోని పలు గ్యాస్ ఏజెన్సీలు,పెట్రోల్ బంకులు లలో సిబ్బందికి అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాల జరగకుండా తీసుకోవలసిన ముందు జాగ్రత్త చర్యలు, ప్రమాదాలు జరిగినప్పుడు మంటలు ఏ విధంగా అదుపు చేయాలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ప్రత్యక్షంగా మంటలను ఆర్పి మాక్ ఫైర్ ఫైటింగ్ నిర్వహించి, అవగాహన కల్పించారు. మండలంలోని మూర్తి గ్యాస్ ఏజెన్సీ, శ్రీ శాంత్ గ్యాస్ ఏజెన్సీ శ్రీ సాయి గణేష్ పెట్రోల్ బంక్, నయార పెట్రోల్ బంకు,భారత్ పెట్రోల్ బంకులలో సిబ్బందికి అవగాహన కల్పించారు.గ్యాస్ గోదాముల వద్ద, పెట్రోల్ బంకులలో ప్రమాదం సంభవిస్తే మంటలు మార్పే పరికరాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. సిబ్బంది నిర్లక్ష్యంగా సిగరెట్ల కాల్చడం గాని చేయరాదని,విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది ఉన్నారు.

## కాకినాడలో రెండు రోజుల పాటు

# మంచినీటి సరఫరా నిలిపివేత

### - కమిషనర్ ఎన్ వి వి సత్యనారాయణ వెల్లాడి



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 18..** కాకినాడ నగరంలో మంచినీటి సరఫరా తాత్కాలికంగా నిలిపివేయ నున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు శనివారం సాయంత్రం ఒక ప్రకటనలు విడుదల చేశారు.అరట్లకట్ట నుంచి విక్టోరియా వాటర్ వర్క్స్ ఫిల్టరేషన్ ప్లాంట్‌కు వచ్చే 800 ఎంఎం మెయిన్ పైప్‌లైన్‌లో లీకేజీ ఏర్పడటంతో మరమ్మత్తులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఏప్రిల్ 20, 2026 సాయంత్రం నుంచి ఏప్రిల్ 21, 2026 ఉదయం వరకు మంచినీటి సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు. అనంతరం అదే రోజు సాయంత్రం నుంచి సరఫరా యథావిధిగా పునరుద్ధరించ బడుతుందని వెల్లడించారు. ఈ అంతరాయం నగరంలోని 5, 6వ డివిజన్లు మరియు 14 నుండి 49వ డివిజన్ల పరిధిలోని ప్రాంతాలపై ప్రభావం చూపనుంది. అందువల్ల ఆయా ప్రాంతాల ప్రజలు ముందస్తుగా తాగునీటిని నిల్వ చేసుకోవాలని కమిషనర్ సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయనున్నట్లు పేర్కొన్న అధికారులు, అవసరమైతే క్రింది ఫోన్ నంబర్లను సంప్రదించాలని సంప్రదించవలసిన నంబర్లు 6301387834, 7382042977, 9948022954, 9059296885 కోరారు.

# నేరాలకు పాల్పడుతున్న ముగ్గురు ముద్దాయిల అరెస్టు

### - 25 లక్షల 30 వేల విలువైన బంగారం, 629 ఎం గ్రాముల వెండి
### - ఒక లక్ష 95 వేల రూపాయల నగదు, ఐదు లక్షల విలువైన ఆరు మోటర్ సైకిళ్లు స్వాధీనం...
### - జిల్లా ఎస్పీ బిందు మాధవ్ వెల్లడి



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 18..** ఇంటి నేరాలకు పాల్పడుతున్న ఒక ముద్దాయి అలాగే మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న మరో ఇద్దరు ముద్దాయిలను కాకినాడ జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ముద్దాయిల నుంచి 25 లక్షల ముప్పై వేలకు పైగా విలువైన 117 గ్రాముల బంగారం 629 గ్రాముల వెండి అభరణాలు 1లక్ష 95 వేల నగదు ఐదులక్షలు ఆరు విలువైన ఆరు మోటార్ సైకిల్లను స్వాధీనం చేసుకున్నట్లు కాకినాడ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ జి. బిందు మాధవ్ శనివారం తెలిపారు. అలాగే కాకినాడ జిల్లాలో కాకినాడ వన్ టౌన్, టూ టౌన్, కోరంగి, సామర్లకోట పోలీస్ స్టేషన్ ప్రాంతాలలో జరిగిన పది కేసులను ఛేదించి ఐదుగురు ముద్దాయిలను అరెస్టు చేసినట్లు ఆయన వెల్లడించారు. కాకినాడ లోని జిల్లా పోలీస్ కార్యాలయం లో ఎస్పీ బిందు మాధవ్ విలేకరులతో సమావేశం నిర్వహించి కేసులు వివరాలు వెల్లడించారు. కాకినాడ ఏటిమొగకు చెందిన రేకాడి వెంకటేశ్వర్లు అనే వ్యక్తిపై కాకినాడ పోర్ట్ పోలీసు స్టేషన్లో కేసు ఉన్నదని శనివారం కోరంగి వంతెన వద్ద ఉండగా ఎస్సై పి సత్యనారాయణ అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. అలాగే మోటార్ సైకిల్ దొంగ జనాలు పాల్పడుతున్న కాకినాడ జయ రామారావు పేటకు చెందిన వనమాడి జానకిరామ్, మాడుగుల మండలం సత్యవరం గ్రామానికి చెందిన రేఖ సతీష్ అనే ముద్దాయిలను సామర్లకోట కాకినాడ రోడ్డులో శనివారం ఉదయం సామర్లకోట సీఐ ఎ కృష్ణ భగవాన్ అరెస్టు చేశారని వీరి నుంచి ఐదు లక్షల విలువైన ఆరు మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ ముద్దాయిలు తాళం వేసి నీళ్లను గుర్తించి తాళాలు పగలగొట్టి ఇంటిలో ప్రవేశించి దొంగతనాలకు పాల్పడుతుంటారు అని చెప్పారు కోర్టులో హాజరు పరిచినట్లు వెల్లడించారు. ప్రజలు బయటకు వెళ్లేటప్పుడు తాళాలు బయటకు కనపడేలా వేసి ఉంచవద్దని ఆ తాళాలను అక్కడే దాచవద్దని చెప్పారు. అలాగే ఊరికి వెళుతున్న వారు దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్కు తెలియజేస్తే వారు ఎల్హెచ్ఎంఎస్ అనే పరికరాన్ని అమర్చి దొంగతనాలు జరగకుండా కాపాడు తారన్నారు. విలువైన వస్తువులను బ్యాంకు లాకరులలో దాచుకోవాలని, అవకాశం ఉన్నంతవరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ బిందు మాధవ్ సూచించారు.

ఈ సమావేశంలో కాకినాడ డిఎస్పి మనీష్ దేవరాజ్ పాటిల్, ఎస్బి డిఎస్పి కే వి సత్యనారాయణ, సిసిఎస్ ఇన్స్పెక్టర్ వి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు. కేసులు సాధనలోను ముద్దాయిలని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని ఎస్పీ బిందు మాధవ్ అభినందించారు.

# వ్యక్తిగత సెక్యూరిటీ సిబ్బంది చైతన్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి



**అనపర్తి (మనసులో మాట) ఏప్రిల్ 18:** అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యుడు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తన వ్యక్తిగత సెక్యూరిటీ సిబ్బంది, చైతన్య తల్లిని మరియు నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాంబత్తుల చంటి సోదరి అనారోగ్యానికి గురైన విషయం తెలిసిన వెంటనే స్పందించిన ఆయన, అప్పటి నుంచి ఆ కుటుంబానికి అండగా నిలుస్తూ అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నారు.ఈ క్రమంలో, శనివారంమధ్యాహ్నం పెదపూడి మండలం కాండ్రేగులలోని చైతన్య నివాసానికి స్వయంగా వెళ్లిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, ఆ మాతృమూర్తిని పరామర్శించి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో పెదపూడి మండల జడ్పీటీసీ సభ్యురాలు పేపకాయల వెంకటలక్ష్మి వెంకటరమణ, మండల ప్రచార కమిటీ అధ్యక్షుడు కట్టా విజయరాజు, గ్రామ కన్వీనర్ గెద్దాడ త్రిమూర్తులు, గ్రామ ప్రచార కమిటీ అధ్యక్షుడు తాళ్లూరి శ్రీను, గ్రామ యువజన విభాగం అధ్యక్షుడు పేపకాయల బుజ్జి, మండల బీసీ సెల్ ఉపాధ్యక్షుడు గజంకి వీరబాబు, గ్రామ వాణిజ్య విభాగం అధ్యక్షులు భోజంకి చిన్నయ్య, గ్రామ రైతు విభాగం అధ్యక్షుడు నిలాద్రి, పేపకాయల సత్తిబాబు, శ్రీహరి, దోనాం సత్తిబాబు, మేడపాటి కోటేశ్వరరావు, బత్తుల వీరభద్రం, రాయుడు అప్పారావు, పులపకుర కృష్ణతో పాటు స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంజాయి సేవిస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్టు

### - సరఫరా చేస్తున్న వ్యక్తి పరార్



**కోటనందూరు(మనసులో మాట) ఏప్రిల్ 18..** కోటనందూరు లో గంజాయి సేవిస్తున్న ముగ్గురు యువకులను అరెస్ట్ చేసినట్లు కోటనందూరు ఎస్సై టి రామకృష్ణ తెలియజేశారు. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో తుని- నర్సీపట్నం రోడ్డు సమీపంలో ఉన్న ఖాళీ ప్రదేశంలో కొంతమంది వ్యక్తులు గంజాయి సేవిస్తున్నారన్న సమాచారంతో ఎస్సై రామకృష్ణ తన సిబ్బందితో అక్కడికి చేరుకొని దాడి నిర్వహించారు. అక్కడున్న వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించిగా పోలీస్ సిబ్బంది ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ కడారి చిన్ని బాబు తుని, సందీప్ రౌతులపూడి, కొంతం సాయి గణేష్ కొలిమేరు గ్రామాలకు చెందిన వారని, వారి వద్ద నుండి సుమారు 250 గ్రాములు గంజాయి, రెండు సెల్ ఫోన్లు, రెండు మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నామని, గంజాయి సరఫరా చేస్తున్న వడ్లమూరి గంగాధర్ మరియు కొంతమంది వ్యక్తులు పరారీలో ఉన్నారని, ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని, పరారిలో ఉన్న నిందితులను త్వరలోనే పట్టుకుని చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. గ్రామాల్లో గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణా పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని అన్నారు




# ప్రతిభకు సత్కారం

## ఇంటర్లో స్టేట్ మూడో ర్యాంకర్ ను సన్మానించిన గ్రామస్తులు

**ముమ్మిడివరం(మనసులో మాట ) ఏప్రిల్ 18..** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముమ్మిడివరం మండలం ఠాణేలంక పంచాయతీ పరిధిలో గోదాశివారిపాలెం గ్రామానికి చెందిన బండారు గిరిధర్ ప్రసాద్, పద్మావతి ల కుమారుడు వీర గణేష్ స్టేట్ మూడో ర్యాంక్ సాధించడంతో శనివారం గోదాశివారిపాలెం గ్రామస్తులు వీర గణేష్ ను ఘనంగా సన్మానంచేసి విద్యార్థిని తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వీరగణేష్ ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదివి మంచి ప్రతిభను కనపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో పేపకాయల రామకృష్ణ, చిట్టిబాబు, గోదాశి పుండరీష్, గుద్దటి విజయ్ లతో పాటు పలువురు గ్రామస్తులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎంపిక


## సంఘ అధ్యక్షుడిగా ఏడుకొండలు, ఉపాధ్యక్షుడుగా శంకరుడు



**తాళ్లరేవు (మనసులో మాట) ఏప్రిల్ 18:** రేషన్ డీలర్ల సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్షుడు అందే కాశీరాజు ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. తాళ్లరేవు గ్రామదేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద సంఘ గౌరవ అధ్యక్షుడు అరిగెల విశ్వేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంఘ నూతన అధ్యక్షునిగా పెంకే ఏడుకొండలు, ఉపాధ్యక్షునిగా శాఖా శంకరుడు, కార్యదర్శిగా దడాల సత్యన్నారాయణ, సహాయ కార్యదర్శిగా రత్స రాజశేఖర్, కోశాధికారిగా మండా మహేష్ లతోపాటు మరో 41 మంది కార్యవర్ధ సభ్యులను ఎంపిక చేసారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు తహసీల్దార్ పితాని త్రినాధరావును మర్యాదపూర్వకంగా కలిసారు. నూతన కార్యవర్గ సభ్యులను రెవెన్యూ సిబ్బంది, రేషన్ డీలర్లు అభినందించారు.

# టిడిపి ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన కొండబాబు

## ఆయన్ని సన్మానించిన శుభాకాంక్షలు తెలిపిన వివిధ వర్గాలు



**కాకినాడ మనసులో మాట ఏప్రిల్ 18..** కాకినాడ స్మార్ట్ సిటీ శాసన సభ్యుడు వనమాడి వెంకటేశ్వరరావు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఎన్నిక అయిన సందర్భంగా ఏపీ ఎస్ జి ఆర్ ఈ రాష్ట్ర అధ్యక్షులు పి ఎస్ ఎస్ ఎన్ పి శాస్త్రి, కాకినాడ జిల్లా రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంఘ నాయకులు కే. పద్మనాభం అధ్యక్షులు, టి. నూకరాజు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి శేషగిరి మరియు రాష్ట్ర సంఘ కార్యదర్శి సాజిదా మొదలగు వారు శాసన సభ్యులవారిని అభినందించి సత్క రించినారు. మరియు పెన్షనర్స్ సమస్యల పరిష్కారం కోరుతూ ముఖ్యమంత్రికి సమర్పించ వలసినదిగా వినతిపత్రంను శాసన సభ్యులకి అందజేయడ మైనది.

# పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

## - జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



**అమలాపురం( మనసులోమాట) ఏప్రిల్ 18:** ఏప్రిల్ 25న జరగనున్న పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమా ర్ తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పాలిసెట్ 2026 నిర్వహణ గూర్చి అధికారులతో సమీక్షిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 5 687 అభ్యర్థులకు గాను 15 పరీక్షా కేంద్రాలుఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష జరుగుతుందని, పరీక్ష కేంద్రాల - పరిసరాల్లో వివిధ సెక్షన్ల కింద బందో బస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖకు సూచిం చారు. స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ వారు నిర్వహించే ఈ ఆన్లైన్ పరీక్షకు సంబంధించి శనివారం (ఈనెల 18) నుండి ఆన్లైన్లో హాల్ టికెట్ల విడుదల చేస్తున్నారన్నారు. జిల్లా లోని ప్రభుత్వ, ఎయిడెడ్ మరియు ప్రైవేట్ పాలిటె క్నిక్ కళాశాలల్లో 2026-27 విద్యాసంవత్సరానికి గాను ఇంజనీరింగ్, నాన్- ఇంజ నీరింగ్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే పాలీసెట్- 2026 ప్రవేశ పరీక్షకు సర్వం సిద్ధమైంద న్నారు .హాల్ టిక్కెట్లు అధికారిక వెబ్ సైట్లో అందుబాటులో ఉన్నాయనీ.అభ్యర్థులు తమ పదవ తరగతి హాల్ టికెట్ నంబర్ లేదా రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ మరియు పుట్టిన తేదీని నమోదు చేసి అధికారిక వెబ్ సైట్ జూశీశ్రీఎఎ- మ్ఘిజూ.అఅఎ.అఅ ద్వారా హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చునన్నారు. పరీక్షా విధానం గూర్చి వివరిస్తూ పరీక్ష ఆఫ్లైన్ (గావీ=) పద్ధతిలో ఉంటుందన్నారు. మొత్తం 120 బహుళైచ్చిక ప్రశ్నలు లెక్కలు -50, భౌతిక శాస్త్రం-40, రసాయన శాస్త్రం-30 ఉంటాయన్నారు. దీనిలో నెగిటివ్ మార్కింగ్ విధానం లేదని స్పష్టం చేశారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి కనీసం ఒక గంట ముందుగా ఉదయం 10:00 గంటలకు చేరుకోవాలని, హాల్ టికెట్తో పాటు ఏదైనా ఒక ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డు ఆధార్, స్కూల్ ఐడి మొదలైనవి వెంట ఉంచు కోవాలన్నారు. డిఆర్ఓ నోడల్ అధికారిగాను జిల్లా ఎస్పీ బందోబస్తు ఏర్పాట్లు ఆర్డీవో అమలాపురం, రామచం ద్రపురం వారు బి.ఎన్.ఎస్ ఎస్ 163 సెక్షన్ 144 సెక్షన్లు పరీక్ష కేంద్రాల వద్ద విధించాలన్నారు డిపిఓ శానిటేషన్ త్రాగునీరు ఏర్పాట్లు పరివేక్షించాలన్నారు. ట్రాన్స్కో నిరంత రాయంగా విద్యుత్ సరఫరా చేయాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి పరీక్షా కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆర్టీసీ వారు ఆయా కేంద్రాల రూట్లు లో సమయానికి బస్సులు నడపాలని కలెక్టర్ ఆదేశించారు.

# గ్రామ సంఘాల పురోగతిని సమీక్షిస్తున్న ఎన్.ఆర్.ఎల్.ఎం బృందం



**ముమ్మిడివరం(మనసులో మాట ) ఏప్రిల్ 18..** ముమ్మిడివరం మండలం గేదెల్లంక గ్రామంలో జాతీయ గ్రామీణ జీవనోపాదుల మిషన్ బృందం(ఢిల్లీ )శనివారం పర్యటించింది. గ్రామంలోవి ఓ -2 సమావేశంలో పాల్గొని సంఘ కార్యకలాపాలు పురోగతిని సమీక్షించారు. రుణాలు పొందిన సభ్యులను వివరాల అడిగి తెలుసుకున్నారు. గ్రామ సంఘం లో ఎనిమిది మంది సభ్యులకు 5 లక్షల 50 వేలు. మంజూరు చేయడం జరిగిందని . సంఘ సభ్యులు తెలిపారు.వారిలో క్వాయర్ మిషన్ నడుపుతున్న కదలి సాయిదేవి ని వ్యాపారం లావాదేవీలు గురించి వారు అడిగి తెలుసుకున్నారు. గ్రామ సంఘం సమావేశం నడిపే విధానం తెలుసుకున్నారు. 2022 నుండి మూడు సంవత్సరాల వి.వో పుస్తకాలను తనిఖీ చేశారు. ఎన్. ఆర్.ఎల్.ఎం నిధులు సభ్యులకు ఎలా ఉపయోగించారు అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో డి.పి.ఎం.హెచ్ ఆర్ జి.విజయకుమార్, ఏపి ఎం.ఎల్ హెచ్ డి.వరాల బాబు, ఏపిఎం రమణ,సి సి ఎం లక్ష్మి,ఇన్చార్జి సీ.సీ జి, విజయలక్ష్మి,భవాని, వి.ఓ.ఏ లు,సరస్వతి, లక్ష్మీదుర్గ, మంగాదేవి, భూలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థులూ డ్రగ్స్ కు దూరంగా ఉండండి

## - వైబ్రెంట్స్ ఆఫ్ కలాం ట్రస్టు ఫౌండర్ విజయ కలాం భాస్కర్



**గండేపల్లి (మనసులో మాట) ఏప్రిల్ 19:** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో మాదక ద్రవ్యాల వినియోగాన్ని నిరోధించేందుకు ఈగల్ డిపార్ట్మెంట్,వైబ్రెంట్స్ ఆఫ్ కలాం ట్రస్టు సంయుక్తంగా నిర్వహిస్తున్న డ్రగ్స్ వ్యతిరేక సైకిల్ యాత్ర (తిరుపతి నుండి విశాఖపట్నం వరకు) కాకినాడ జిల్లా సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ చేరుకుంది. ఈ సందర్భంగా ఆదిత్య యూనివర్సిటీ యాజమాన్యం సైకిల్ యాత్ర టీమ్ కు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రో. వైస్. ఛాన్సలర్ డా. ఎ. రమేష్ అధ్యక్షతన జరిగిన డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సులో అడిషనల్ ఎస్.పి. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్.ఎస్.పి. మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత విద్యార్థులు డ్రగ్స్ కు బానిస కాకుండా ఉండాలని కోరారు. డ్రగ్స్ తీసుకున్న,కలిగి ఉన్న చట్ట పరంగా కఠిన శిక్షలు ఎదుర్కోవలసి వస్తుంది కావున ముఖ్యంగా విధ్యారులు డ్రగ్స్ జోలికి పోవద్దు అని బంగారు భవిష్యత్ ను కోల్పోవద్దు అని సూచించారు. రిజిస్ట్రార్ డా. జి. సురేష్ మాట్లాడుతూ విద్యార్థి దశ అత్యంత కఠినమైన దశ అని ఈ వయసులో డ్రగ్స్ వంటి వాటికి ఆకర్షితులు అయితే భవిష్యత్ అగమ్యగోచరం అవుతుంది అని బంగారు భవిష్యత్ ను తల్లిదండ్రుల ఆశలను చిదిమేసే మాదకద్రవ్యాల జోలికి వెళ్ళవద్దు అని విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండండి అని ఉద్ఘాటించారు. సైకిల్ యాత్ర ద్వారా యువతకు డ్రగ్స్ పట్ల అవగాహన కల్పిస్తున్న వైబ్రెంట్స్ ఆఫ్ కలాం ట్రస్టు ఫౌండర్ విజయ కలాం భాస్కర్ మాట్లాడుతూ యువత లో స్ఫూర్తి రగిలించడం కోసం దండి 2.ఓ పేరుతో సైకిల్ యంత్రం చేపట్టినట్లు తెలిపారు. డ్రగ్స్ వల్ల జీవితాలు నాశనం అవుతాయని అందరూ చెప్పేదే కానీ దీని వెనకు ఉగ్రవాదుల కుట్ర ఉందని తద్వారా యువత తో నిండిన అఖండ భారతాన్ని ముఖ్యంగా యువతను డ్రగ్స్ ఇచ్చి వారి లో శక్తీ,యుక్తులను నిర్వీర్యం చేసే కుట్రలను విద్యార్థులకు తెలియజేయడం కోసం ఈ యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేహానికి దేశానికి హాని కలిగించే డ్రగ్స్ కు యువత దూరంగా ఉండాలని కోరారు.సైకిల్ యాత్ర ద్వారా చక్కటి స్ఫూర్తి దాయకసందేశాన్ని అందిస్తున్న విజయ కలాం ను పోలీస్ అధికారులు, ఆదిత్య యాజమాన్యం అభినందించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ అనంతరం 100 అడుగుల జాతీయ జెండా ప్రదర్శన ఆకట్టుకుంది. . ఈ కార్యక్రమంలో డీన్ డా. డి. కిషోర్, పెద్దాపురం డి.ఎస్.పి., కె.వి.వి. సత్యనారాయణ, జగ్గంపేట సి.ఐ. తిరుపతి రావు, ఈగల్ ఎస్.ఐ. జి. వెంకటేశ్వరావు, అనకాపల్లి తెలుగుదేశం పార్టీ పరిశీలకులు డా.సి.హెచ్.వెంకటేశ్వరావు,వైబ్రెంట్స్ ఆఫ్ కలాం ట్రస్టు రాష్ట్ర కో.ఆర్డినేటర్.రవిరాజ్,జిల్లా కో.ఆర్డినేటర్.పి.దినకర్,డా. టి.నీలిమ,అభిలాష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్రలో పాల్గొన్న కాకినాడ జిల్లా ఎస్పీ.జి బిందు మాధవ్

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 18..** స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కాకినాడ జిల్లా వ్యాప్తంగా పోలీసు స్టేషన్ ల నందు ఆయా స్టేషన్ సిఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా పోలీసు ప్రధాన కేంద్రమైన కాకినాడలో జిల్లా ఎస్పీ జి బిందుమాధవ్ ఏఆర్ క్వార్టర్స్ ప్రాంతంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొని, మొక్కను నాటి, అక్కడి పరిసరాలను పరిశీలించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.అనంతరం జిల్లా ఎస్పీ సిబ్బంది మరియు అధికారులతో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించి, పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి శ్రమదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (ఏ ఆర్) ఎస్. శ్రీనివాసరావు, ఎస్బి డిఎస్పీ కెవివి సత్యనారాయణ, డిఎస్పీ (ఏ ఆర్) వి జి శ్రీహరి రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కె వెంకటరావు, కంపెనీ రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఎమ్ నరసింహ మూర్తి, కాకినాడ టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం. అప్పలనాయుడు, పోర్ట్ ఇన్స్పెక్టర్ పి సునీల్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీరామానుజాచార్య తిరునక్షత్ర మహోత్సవాలు ప్రారంభం



**పిఠాపురం,( మనసులో మాట) ఏప్రిల్ 18:** స్థానిక ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ కుంతీమాధవస్వామి వారి దేవస్థానంలో శ్రీభగవద్రామానుజాచార్యుల వారి తిరునక్షత్ర మహోత్సవాలు శనివారం పాంచాహ్నిక దీక్షతో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం రామానుజాచార్యుల వారికి పంచామృతాభిషేకం, విశేష అర్చనలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాన్ని బేడామండపంలో ప్రదక్షిణ చేయించి, శాస్త్రోక్తంగా ధ్వజారోహణ కార్యక్రమం పూర్తి చేశారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఉత్సవాలు ఈనెల 22వ తేదీ (బుధవారం) వరకు కొనసాగనున్నాయి. ఐదు రోజుల పాటు ప్రతిరోజూ ఉదయం స్వామివారికి అభిషేకాలు, సాయంకాలం ద్రవిడ ప్రబంధ సేవాకాలం తీర్థప్రసాద వినియోగం జరుగుతాయని ఆలయ ఆచార్యులు తెలిపారు.

## ఘనంగా శ్రీ హర్ష ఇంగ్లీష్ మీడియం స్కూల్ అన్యువల్ డే



**రౌతులపూడి,(మనసులో మాట) ఏప్రియల్ 18:** మండలంలోని రౌతులపూడి లో శ్రీ హర్ష ఇంగ్లీష్ మీడియం స్కూల్ యానివల్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరోనాటికల్ ఇంజనీర్ ప్రొఫెసర్ టి శ్రీనివాసరావు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా జ్యోతి ప్రజ్వలన ప్రారంభించారు. విద్యార్థులు సంస్కృతి కార్యక్రమాలు డాన్స్ ప్రోగ్రాం లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కొలప్రోలు బుజ్జి బాబు నాయుడు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు అన్ని విభాగాల్లోనూ పాల్గొనాలని వాళ్లలో ఉన్న సృజనాత్మకత బయట తీసేందుకే ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని బుజ్జిబాబు నాయుడు అన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ తమరాల సత్యనారాయణ, కొరుప్రోలు రాము, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గాలి కృష్ణ, గాలి దేవుడు, మరియు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అక్రమ రొయ్యల సాగు నిలిపివేయాలి

**ముమ్మిడివరం(మనసులో మాట ) ఏప్రిల్ 18..** నిబంధనలకు విరుద్ధంగా సాగు చేస్తున్న అక్రమ రొయ్యల చెరువులను వెంటనే నిలిపివేయాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.రవి డిమాండ్ చేశారు. మండలంలోని లంకాఫ్ ఠాణేలంక పంచాయతీ పరిధిలోని గోదావరి నది తీరం వెంబడి సి.ఆర్.జెడ్ చట్టాన్ని అతిక్రమించి అనధికారికంగా రొయ్యల సాగు చేస్తున్న చెరువులను శనివారం మానవ హక్కుల వేదిక జిల్లా కార్యవర్గ సభ్యుడు పి. పవన్ ఆద్వర్యంలో నిజ నిర్ధారణ కమిటీ పరిశీలించింది.ఈ సందర్భంగా మానవ హక్కుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవి మాట్లాడుతూ వాస్తవంగా నదీ తీరానికి 150 మీటర్ల లోపు ఎటువంటి సాగుకు అనుమతులు లేవని కమిటీ పేర్కొంది అయినా ఎక్కడ నిబంధన లకు విరుద్ధంగా రొయ్యలు సాగు చేస్తున్నారన్నారు..దీని వల్ల భూగర్భ జలాలు కలుషిత మవడమే కాకుండా, వ్యర్థాలను నదిలోకి వదలడం వల్ల రసాయనాల వల్ల గోదావరిలో సహజసిద్ధమైన చేపలు అంతరించి పోయి మత్స్యకారుల జీవనోపాధికి విఘాతం కలుగుతుందని పేర్కొన్నారు.ఎంతో కాలంగా గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా రొయ్యల చెరువులు. సాగుచేస్తున్నా అధికారులు ముడుపులు తీసుకుని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు కమిటీకి వివరించారు. గోదావరి నదీ తీరంలో అక్రమ రొయ్యల సాగు చెరువులను వెంటనే తొలగించాలని లేని పక్షంలో బాధిత గ్రామాల మత్స్య కారులతో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అక్రమ రొయ్యల సాగు చెరువులను నదీ తీరానికి అనుకుని ఏర్పాటు చేయడంతో స్థానిక మత్స్యకారులు జీవనాధారమైన వేటకు వెళ్ళే మార్గం లేక,జీవనోపాధిని కోల్పోతున్నామని కమిటీకి మొర పెట్టుకున్నారు.తక్షణమే అక్రమ రొయ్యల సాగు చెరువులను నిలిపివేసి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ పరిశీలన బృందంలో పట్టా సూర్యప్రకాష్, ఆకుల నరసింహమూర్తి, నాత్ర ధర్మారావు, బొమ్మిడి దుర్గాప్రసాద్, చింతా వెంకటరమణ, ఆకుల సూరిబాబు లతో పాటు పలు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెదేపాలో సామాన్య కార్యకర్తకు విలువ ఉంటుంది

### - టీడీపీ రాష్ట్ర నూతన కార్య నిర్వాహక కార్యదర్శి బాబి అభినందనలు వెల్లువ



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 18..** తెలుగుదేశం పార్టీలో సామాన్య కార్యకర్త కు విలువ ఉంటుందని పార్టీ రాష్ట్ర నూతన కార్యనిర్వహక కార్యదర్శి, కాకినాడ రూరల్ కోఆర్డినేటర్ కటకం శెట్టి వెంకట ప్రభాకర్ (బాబి) అన్నారు. శనివారం ఆయన కార్యాలయనికి కాకినాడ రూరల్ నియోజకవర్గంలో పలు గ్రామాలు నుంచి పార్టీ నేతలు తరలి వచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తొలుత మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకులు ఎన్ టీ ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాబి మాట్లాడతూ ఎటువంటి రాజకీయ వారసత్వం లేనప్పటికీ, పార్టీని నమ్ముకున్నందుకు రాష్ట్ర స్థాయి పదవి ఇచ్చారని అన్నారు. మంత్రి నారా లోకేష్ టీడీపీ లో యువత కు ఎక్కువ భాగస్వామ్యం కల్పించాలని నిర్ణయం తీసుకున్నారని, దీనిలో భాగంగా తనకు పదవి ఇచ్చారని హర్షం వెలిబుచ్చారు. తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లబత్తుల అప్పారావు, కౌజు నెహ్రూ, మాజీ ఎంపీటీసీ గంగయ్య, బి లోవరాజు, కదలి శశిధర్, టేకుమూడి ప్రసాద్, లింగం శివ కుమార్, సూర్య ప్రకాశరావు తో పాటు మహిళా నేతలు వేటు కూరి నాగమణి, లావణ్య, ఉమా, కాకినాడ రూరల్ నియోజకవర్గంలో పలు గ్రామాలు నుంచి పార్టీ నేతలు పాల్గొన్నారు.

# ఎల్ నినో ప్రభావంపై రైతులు అప్రమత్తం కావాలి

### - జే డి ఏ విజయ్ కుమార్



**కాజులూరు (మనసులో మాట) ఏప్రిల్ 18..** ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తగ్గే అవకాశమున్నందున రైతులు ముందస్తుగా సమాయత్తం కావాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. విజయ్ కుమార్ సూచించారు. శనివారం కాజులూరు మండలంలోని జగన్నాథగిరి, కాజులూరు గ్రామాల్లో ఆయన పర్యటించి రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి తేమను కాపాడేందుకు, భూసారాన్ని పెంచేందుకు పచ్చిరొట్ట ఎరువుల సాగును ప్రోత్సహించాలని తెలిపారు. పిల్లిపెసర, జనుము, జీలుగా వంటి పంటలను సాగు చేయడం ద్వారా భూసారం పెరగడంతో పాటు ఉష్ణోగ్రత తగ్గి తేమ శాతం పెరుగుతుందని వివరించారు. దీని వల్ల ఎరువుల ఖర్చు తగ్గి రైతులకు లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ (గ్రావీణా) కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయం (ఋాజచీఖీ) ద్వారా అందిస్తున్న 32 రకాల విత్తనాల కిట్లను వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. దాల్వా పంట కోతల సమయంలో రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన నాణ్యత ప్రమాణాల ప్రకారం కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరప సహాయ వ్యవసాయ సంచాలకులు కె. బాబురావు, మండల వ్యవసాయ అధికారి వి. అశోక్, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాస్ వర్మ, ప్రశాంత్, వ్యవసాయ సహాయకులు తులసిరామ్, సత్య, సాహిత్య, సౌమ్య రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఆరిమిల్లి



**తణుకు(మనసులో మాట ),ఏప్రిల్ 18:** ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆదేశించారు. శనివారం ఆయన తణుకు మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పలు విభాగాల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్, అడ్మినిస్ట్రేషన్, రెవెన్యూ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే, సంబంధిత రికార్డులను తనిఖీ చేశారు. మున్సిపల్ కార్యాలయంలో ప్రజలకు అందుతున్న సేవల నాణ్యతపై దృష్టి సారించి, అక్కడికి వచ్చిన సందర్శకులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు.ప్రజల అవసరాలను సమయానుకూలంగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. సేవల మెరుగుదలకు సంబంధించి పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ప్రజా ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని సూచించారు. కార్యాలయానికి వచ్చే ప్రతి పౌరుడితో గౌరవంతో వ్యవహరించాలని, పారదర్శకతతో సేవలు అందించాలని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. మున్సిపల్ పరిధిలో శుభ్రత, పారిశుద్ధ్యం, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. పట్టణ అభివృద్ధి పనులు వేగవంతం చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా అమలు చేయాలని తెలిపారు. అలాగే, కార్యాలయ పనితీరు మరింత మెరుగుపడేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని సూచించారు. ప్రజలు ఎదుర్కొనే సమస్యలను నమోదు చేసి వాటి పరిష్కారానికి నిర్దిష్ట సమయపట్టిక అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీతో కార్యాలయ సిబ్బంది అప్రమత్తమై తమ పనితీరును మెరుగుపరుచుకునే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## వెంకన్న సన్నిధిలో బద్దిరెడ్డి దంపతులచే భారీ అన్నదానం

**గోకవరం (మనసులో మాట), ఏప్రిల్ 18 :** భక్తులు కోరిన కోరికలు తీర్చే స్వామిగా, తంటి కొండలో వెంకటగిరి కొండపై కలియుగ దైవంగా అవతరించిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో శనివారం తంటికొండ గ్రామానికి చెందిన బద్ధిరెడ్డి నాగ సూర్య సత్యనారాయణ చెంచులక్ష్మి దంపతులు శ్రీవారి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా బద్దిరెడ్డి దంపతులు మాట్లాడుతూ తంటికొండ కొఃడ పై స్వయంభు పాద దర్శన వెంకటేశ్వరుడన్నారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామికి సేవ చేసుకోవడం ఎంతో పుణ్యఫలమన్నారు. శ్రీవారికి సేవ చేసుకోవడం ఏడేడు జన్మల పుణ్యఫలమన్నారు. దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర ఆధ్వర్యంలో శ్రీవారికి సేవలు విశేషంగా జరుగుతున్నాయన్నారు. శ్రీ వాసవి మాత సంఘం ఆధ్వర్యంలో కొయ్యలగూడెం గ్రామానికి చెందిన మధు సాయి నితిన్ జ్యోతి సౌజన్యంతో భక్తులకు చల్లని మజ్జిగ పంపిణీ చేశారు.

## బాల్య వివాహాల నిర్మూలన మన అందరి సమిష్టి బాధ్యత



**పిఠాపురం,( మనసులో మాట) ఏప్రిల్ 18:** "పర్వదినం కాకూడదు బాలికల భవితకు దుర్దినం" అనే నినాదంతో అక్షయ తృతీయ సందర్భంగా బాల్య వివాహాల నిర్మూలనపై పిఠాపురం ఐసిడిఎస్ కార్యాలయంలో శనివారం భారీ అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం క్రాఫ్ స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాయి. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు ఎం.జి.సూర్యనారాయణ మాట్లాడుతూ.. ఏప్రిల్ 19న జరిగే అక్షయ తృతీయ నాడు ఎక్కడా బాల్య వివాహాలు జరగకుండా పోలీస్, రెవెన్యూ, విద్య, ఆరోగ్య పంచాయతీ రాజ్ శాఖలు సమన్వయంతో పని చేయాలని కోరారు. సమాజంలో చైతన్యం వచ్చినప్పుడే ఈ దురాచారాన్ని రూపుమాపగలమని, బాల్య వివాహం పిల్లల ప్రాథమిక హక్కుల ఉల్లంఘన అని ఆయన స్పష్టం చేశారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి సిహెచ్.వెంకట్రావు మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో సున్నిత ప్రాంతాలను గుర్తించి అక్షయ తృతీయ వేళ ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ఎక్కడైనా బాల్య వివాహ ప్రయత్నాలు జరిగితే వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా ఉమెన్ హెల్ప్‌లైన్ 181 కి సమాచారం అందించాలని కోరారు. క్రాఫ్ సంస్థ కోఆర్డినేటర్ బి.కుమారి బాల్య వివాహాల చట్టపరమైన పర్యవసానాలను వివరించగా, ఐసిడిఎస్ సూపర్వైజర్ సారమ్మ ఆధ్వర్యంలో అందరితో బాల్య వివాహ నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ వరలక్ష్మి, జిల్లా బాలల హక్కుల విభాగం కౌన్సిలర్ దుర్గారాణి, ఏపిఎం ప్రశాంతి, ఆరోగ్య శాఖ సిబ్బంది, మహిళా సంరక్షణ కార్యదర్శులు, అంగన్‌వాడీ కార్యకర్తలు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

### ఈనెల 20 న జగ్గంపేటలో

# ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు

### - మెగా రక్తదాన శిబిరం - ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 18:** స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షుడు , ముఖ్యమంత్రి చంద్రబాబు ఈనెల 20వ తేదీన పుట్టినరోజు సందర్భంగా ఆయనకు ముందుగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఏప్రిల్ 20వ తేదీ అందరికీ గుర్తుండిపోయే తేదీ అని ఈ రాష్ట్రానికి ఒక సమర్థవంతమైన నాయకుడిని అందించిన రోజు అని ఆరోజున జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించి 500 మందితో మెగా రక్తదానం శిబిరం ఏర్పాటు చేసి 500 మందితో రక్తం అందించడం జరుగుతుందని అన్నారు. రక్తదానం చేసిన వారికి ఎన్టీఆర్ ట్రస్ట్ నుంచి ఒక సర్టిఫికెట్, జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ నుండి ఐడి కార్డు అందించడం జరుగుతుందని అదేవిధంగా చంద్రబాబు 76వ పుట్టిన రోజు పురస్కరించుకుని ఎమ్మెల్యేలకు, అధికారులకు, టిడిపి ముఖ్య నాయకులకు 76 రకాల స్వీట్స్ తో స్వీట్ బాక్స్ లో అందించడం జరుగుతుందని ఆయన నిండు నూరేళ్లు మరెన్నో పుట్టినరోజులు జరుపుకుని మరెన్నో ఉన్నత పదవులు అనువహించాలని జ్యోతుల నెహ్రూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడప భరత్, ఎస్వి ఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, దాపర్తి సీతారామయ్య, నకిరేడ్డి సూర్యవతి, కేసిరెడ్డి శ్రీను, ఆడప తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కట్లమ్మ తల్లి జాతర



**కపిలేశ్వరపురం (మనసులో మాట ) ఏప్రిల్ 18..** మండపేట నియోజకవర్గం, కపిలేశ్వరపురం మండలం తాతపూడిలో పురాణ స్థల ప్రాశత్యం కలిగి, భక్తుల కోరిన కోర్కెలు తీర్చే గ్రామ దేవత గా పెర్గాంచిన శ్రీ కట్లమ్మ తల్లి జాతర, తీర్థ మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. అభీష్ట కల్పవల్లిగా పేరుగాంచిన అమ్మవారిని దర్శించుకునేందుకు పరిసర గ్రామాల నుండి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మేకా సత్యనారాయణ, శ్రీలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో వేదఎపండితులు మంత్రోచారణ లతో అమ్మవారికి చండీ హోమం,వంటి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం విశేషం.జాతర సందర్భంగా తాతపూడి గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. భక్తులు, ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి గౌతమి గోదావరి నది నుండి తెచ్చిన పుణ్యజలాలతో అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. బ్రహ్మశ్రీ మాగాపు వీరభద్ర శివాచార్య శర్మ పర్యవేక్షణలో అర్చక బృందం శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు పూర్తి చేశారు. ఈ వేడుకల్లో భాగంగా మేకా సత్యనారాయణ కుటుంబ సభ్యులు.. వారి పెద్ద కుమారుడు మేకా శ్రీధర్ జానకివర్ధని దంపతులు,మేకా వీర వెంకట సత్య సురేష్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ భారీగా తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు. జాతర సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తుల కోలాహలంతో సందడిగా మారాయి.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై ఉక్కుపాదం

### -పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ కవర్లు వాడొద్దంటూ ప్రచారం - పట్టణంలో ముమ్మరంగా తనిఖీలు - కమిషనర్ నామా కనకారావు



**పిఠాపురం, (మనసులో మాట) ఏప్రిల్ 18..** నగరంలో పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణకు కఠిన చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ నామా కనకారావు తెలిపారు. 'స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26' కార్యక్రమంలో భాగంగా శనివారం నగరంలోని పలు వ్యాపార సముదాయాల్లో మున్సిపల్ అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను విక్రయించినా లేదా నిల్వ ఉంచినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. తనిఖీల్లో భాగంగా భారీగా ప్లాస్టిక్ వస్తువులను స్వాధీనం చేసుకున్నామని, నిబంధనలు ఉల్లంఘించిన దుకాణదారులపై జరిమానాలు విధించామని పేర్కొన్నారు. ప్రతి దుకాణంపై "సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధించబడింది" అనే అవగాహన స్టిక్కర్లను అతికించినట్లు ఆయన వివరించారు. వ్యాపారులు, ప్రజలు ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా వస్త్ర, జనపనార జీవవిచ్ఛిన్నమయ్యే (బయో-డిగ్రేడబుల్) సంచులను మాత్రమే వాడాలని కమిషనర్ సూచించారు. ఇకపై నిబంధనలు అతిక్రమిస్తే భారీ జరిమానాలతో పాటు క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# జిల్లా టాపర్ 'డెల్మా'కు పిఠాపురంలో ఘన సన్మానం

### - సత్తా చాటిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని

పిఠాపురం, (మనసులో మాట) ఏప్రిల్ 18: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటువంటి విడుదల చేసిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష ఫలితాలలో 985 మార్కులతో జిల్లా స్థాయిలో ర్యాంకు సాధించిన ఆర్ఆర్ బి హెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని గంటా డెల్మాను జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షురాలు డాక్టర్ చిక్కాల వరలక్ష్మి విద్యార్థినిని అభినందించారు. డెల్మా భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని డాక్టర్ వరలక్ష్మి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు.





## బిజెపి రాష్ట్ర కార్యాలయంలో సమావేశంలో పాల్గొన్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

**అనపర్తి (మనసులో మాట) ఏప్రిల్ 18:** బిజెపి విజయవాడ రాష్ట్ర కార్యాలయంలో రానున్న రోజుల్లో చేపట్టాల్సిన పార్టీ కార్యక్రమాలపై దిశానిర్దేశం నిర్వహించిన బిజెపి ఎమ్మెల్యేలు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శుల సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, బిజెపి జాతీయ సహ సంఘటనా ప్రధాన కార్యదర్శి శివప్రకాష్ జీ,అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## మండపేటలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర




**మండపేట (మనసులో మాట ) ఏప్రిల్ 18..** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివార మండపేట లోని చంద్రబాబు ఉద్యానవన పార్కు, ధర్మగుండం చెరువు రేవు వద్ద స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు. మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది కలిసి చెరువు రేవు పరిసరాల్లో చెత్తను తొలగించి శుభ్రం చేశారు. అనంతరం అందరూ స్వచ్ఛత ప్రతిజ్ఞ చేసి, మండపేట పట్టణాన్ని స్వచ్ఛ మండపేటగా - స్వర్ణ మండపేటగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కోన సత్యనారాయణ, టిడిపి టౌన్ ప్రెసిడెంట్ మచ్చా నాగు, బీజేపీ నాయకులు గొడవర్తి రామచంద్రరావు, 15వ వార్డు టిడిపి నాయకులు పాలచర్ల వెంకన్న బాబు పాల్గొన్నారు. మున్సిపల్ మేనేజర్ వి. శ్రీనివాసరావు, స్వర్ణ వార్డు మేనేజర్ డి.ఆర్.యస్.యస్. శ్రీనివాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ ముత్యాల సత్తిరాజు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ఆర్. అనుష లక్ష్మి, మెప్మా సిబ్బంది, వార్డు సచివాలయ సెక్రటరీలు, మున్సిపల్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పాదచారులకు మజ్జిగ వితరణ



**గోకవరం (మనసులో మాట), ఏప్రిల్ 18 :** గోకవరం మండలం గుమ్మలదొడ్డి గ్రామ పంచాయతీ దగ్గర కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ( ది పిఎంపి అసోసియేషన్) గోకవరం శాఖ ఆధ్వర్యంలో మండల శాఖ అధ్యక్షుడు, జిల్లా కోశాధికారి పీ చిన్ని ఆర్థిక సహాయంతో శనివారం ఏర్పాటు చేసిన చలివేంద్రం లో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్ని మాట్లాడుతూ వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున మజ్జిగ చలివేంద్రాలు ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కోట సత్యవతి సూరిబాబు, పేరారపు రాము, అసోసియేషన్ మండల సహాయ కార్యదర్శి గంటి వెంకటేష్, గౌరవ సలహాదారులు సుందరపల్లి అర్జున్ రావు, అసోసియేషన్ సభ్యుడు పేరారపు కృష్ణ, యూత్ సభ్యులు సొంటేపు సుబ్బారావు, మద్దాల బాపిరాజు, అప్పన్న మీరా, పంచాయతీ గుమస్తా శేషగిరి తదితరులు పాల్గొన్నారు

# రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు: జెసి



**ఏలూరు/భీమడోలు, ఏప్రిల్, 18 (మనసులో మాట)..** ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ చెప్పారు. భీమడోలు మండలం సూరప్పగూడెం గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని శనివారం జేసీ పరిశీలించి, ధాన్యం కొనుగోలులో రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జేసీ అభిషేక్ గౌడ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు అవసరమైన నాణ్యమైన గోనెసంచులను రైతు భరోసా కేంద్రాల వద్ద రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. తేమ శాతం, ధాన్యం రవాణా వంటి వాటిల్లో రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నామని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అందించే విషయంలో రైతులు ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటే వెంటనే దగ్గరలోని రైతు భరోసా కేంద్రం లోని పౌర సరఫరాల శాఖ అధికారులు లేదా దగ్గరలోని తహసీల్దార్ కార్యాలయంలో తెలియజేస్తే వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటారన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని అందించడంలో తమకు ఎటువంటి సమస్యలు లేవని, అధికారులు నాణ్యమైన గోనెసంచులు అందిస్తున్నారని, మిల్లులకు ధాన్యం అందించేందుకు వాహనాల సమస్యలు లేవన్నారు. ధాన్యం అందించిన 24 నుండి 48 గంటలలోగా తమ ఖాతాలకు నగదు జమ అవుతున్నాయని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# కూటమి పాలకులు, జగన్ వల్ల రాష్ట్ర ప్రజలకి నష్టం

**- రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా బీజేపీ తో చేతులు కలిపారు**

**- బిల్లును వ్యతిరేకించిన ప్రతిపక్షాలకు కృతజ్ఞతలు - మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నేత కామన ప్రభాకరరావు**



**మండపేట మనసులో మాట ఏప్రిల్ 18 ..** దక్షిణాది రాష్ట్రాల ప్రాబల్యం తగ్గించాలని మోడీ పన్నిన కుట్రలో భాగమైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ ముగ్గురు రాష్ట్రానికి ద్రోహం చేస్తున్నవారేనని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ కామన ప్రభాకరరావు ఆరోపించారు. మండపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ కుట్రను గుర్తించి బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసిన ప్రతిపక్ష పార్టీలు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. మహిళా బిల్లును అడ్డం పెట్టుకుని ప్రతిపక్షాలను దెబ్బతీయాలని మోడీ ఆలోచించారన్నారు. అసలు మహిళలకు సంబంధించిన బిల్లు పెట్టకుండానే మోదీ నాటకం ఆడుతున్నారని దుయ్యబట్టారు. రాజ్యాంగ సవరణకు ఒక బిల్లు, నియోజకవర్గాల మార్పుకు మరోబిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల సవరణకు మరో బిల్లు పెట్టారు తప్పితే అందులో మహిళా బిల్లు ఎక్కడా పెట్టలేదన్నారు. 2023లో బీజేపీ మహిళాబిల్లు ను పార్లమెంట్ లో ప్రవేశపెట్టగా దానికి కాంగ్రెస్ సహా అన్ని ప్రతిపక్ష పార్టీలు మద్దతు ఇచ్చాయన్నారు. దాంతో బిల్లు నెగ్గి రాష్ట్రపతి సంతకం కూడా అయిందన్నారు. కేవలం చట్టం అమలుకు ముందుకు వెళ్లకుండా బీజేపీ ఇక్కడే ఒక మెలిక పెట్టిందన్నారు. జన గణన, నియోజకవర్గాల పునర్విభజన తరువాత మాత్రమే ఈ చట్టం అమలు అయ్యేలా అని దాట వేశారన్నారు రు. 2023 లోనే మహిళా బిల్లు అమలు చేయాలని ప్రతిపక్ష పార్టీ లు గగ్గోలు పెట్టినా బీజేపీ పట్టించుకోలేదన్నారు. దీని వల్ల 2024 కు ముందు 78 మంది మహిళ పార్లమెంట్ సభ్యులు ఉంటే, 2024 కు ఆ సంఖ్య 74 కు తగ్గిందన్నారు. అదే 2024 లోనే బీజేపీ 33 % మహిళా రిజర్వేషన్ అమలు చేసి ఉంటే 2024 ఎన్నికలలో 181 మంది మహిళా ప్రతినిధులు చట్ట సభల్లో ఉండేవారన్నారు. అలాగే హర్యానా, డిల్లీ, బీహార్, మహారాష్ట్ర లలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 1276 మంది ఎమ్మెల్యేలకు గానూ 421 మంది మహిళా ఎమ్మెల్యేలు ఎన్నికవ్వాల్సి ఉండగా కేవలం 123 మంది మహిళలు మాత్రమే చట్ట సభలకు వెళ్లారన్నారు. ఇది బీజేపీ కుట్ర పూరిత విధానం కాదా అని ప్రశ్నించారు. జనగణన, నియోజకవర్గాల పూర్విభజన తర్వాత మాత్రమే మహిళా బిల్లు అమలు చేయాలని బీజేపీ చేసిన కుట్ర కారణంగానే మహిళలకు అన్యాయం జరిగిందన్నారు. కేవలం ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్లు పెంచుకోవాలనే కుట్రతోనే మహిళా బిల్లును దీనికి లింకు పెట్టి డ్రామాలు ఆడుతుందన్నారు. ఇప్పటికైనా డ్రామాలు కట్టబెట్టి తక్షణం 2023లో పాస్ అయిన 33%మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు నాయుడు, జగన్ మోహన రెడ్డిలకు రాష్ట్ర ప్రయోజనాలు కంటే సొంత ప్రయోజనాలే ముఖ్యం కావడంతో బీజేపీ పెట్టే ప్రతి బిల్లు కు మద్దతును ఇస్తూ, రాష్ట్రం ఎలా పోయినా తమకు అవసరం లేదన్నట్లు వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఇది మహిళలు కోసం తీసుకొచ్చిన బిల్లు కాకపోవడంతోనే విపక్షాలు అన్ని ఏకతాటిపై కి వచ్చి బిల్లును ఓడించాయన్నారు. ఇది దేశ ప్రజాస్వామ్య విధానంలో అతి పెద్ద విజయం అని హర్షం వ్యక్తం చేశారు. ఇది ఎన్ డి ఏ కు చీకటి రోజు అని ఎద్దేవా చేశారు. మహిళ బిల్లు ముసుగులో భారత ఎన్నికల ముఖ చిత్రాన్ని మార్చే కుట్రకు కేంద్ర ప్రభుత్వం తెరలేపినదని, ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. తక్షణం 33% మహిళ రిజర్వేషన్లు అమలు చేయాలని కామన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శివకోటి శేష సుబ్రమణ్యం, పాడిశెట్టి సత్యనారాయణ, అలమండ సూరిబాబు లు పాల్గొన్నారు.

# ద్వారపూడిలో బడి పిలుస్తోంది రా ...




**మండపేట (మనసులో మాట ) ఏప్రిల్ 18..** మండపేట మండలం ద్వారపూడి మహాత్మా గాంధీ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సంయుక్తంగా శనివారం గ్రామ వీధుల్లో బడి పిలుస్తోంది రా కార్యక్రమం నిర్వహించారు. బడి ఈడు పిల్లలందరూ తప్పనిసరిగా చదువుకోవాలని ప్రైవేటు చదువులు వద్దు ప్రభుత్వ చదువులే ముద్దు, పెద్దలు పనికి - పిల్లలు బడికి అంటూ విద్యార్థులు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకం ద్వారా యూనిఫాం, బూట్లు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా పౌష్టికాహారంతో కూడిన భోజనం, మినరల్ డ్రింకింగ్ వాటర్ అన్నీ ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. అధిక ఫీజులు చెల్లించి ప్రైవేటు స్కూళ్లకు వెళ్లవద్దని, ప్రభుత్వ బడికి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ కంకటాల మురళీకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బత్తిన రాజరాజేశ్వరి, ఉపాధ్యాయులు రామలక్ష్మి, భ్రమరాంబ, సునీత, లలిత, శ్రీనివాసరావు, నాగ సుజాత, కృష్ణకుమారి, హైమావతి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



## లీకేజీలు నివారణ, ఇంకుడు గుంతలు నీటి సంరక్షణే ప్రధాన లక్ష్యంగా

# పనిచెయ్యాలి

### - జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి

**ఏలూరు/ పెదవేగి, ఏప్రియల్ 18(మనసులో మాట)..** పెదవేగి మండలం ముందూరు గ్రామంలో శనివారం రెండు ఫిజియో మీటర్లు నుండి టెలిమీటరు ద్వారా భూగర్భజలాలు మట్టములను స్వయంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో భూగర్భజలాలు స్థాయిని శాస్త్రీయంగా మట్టములను అంచనాను స్వయంగా పరిశీలించామని తెలిపారు. భూగర్భజలాలు స్థాయి నిరంతరం తగ్గిపోతున్న నేపథ్యంలో వాటిని కాపాడుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. జిల్లాలో 72 పిజోమీటర్ల నుండి టెలిమీటర్ల ద్వారా భూగర్భ జలమట్టాన్ని ఎప్పటికప్పుడు కొలవడం జరుగుతుందని, మార్చి నెలలో జిల్లాలో సగటున నీటిమట్టం 21.23 మీటర్లు ఉందని అన్నారు. ఈ రోజున ముందూరు గ్రామంలో కొలిచినపుడు 23.38 మీటర్లు ఉందని తెలిపారు. వర్షాకాలం తర్వాత 3 మీటర్లు, ఎండాకాలం 8 మీ లోతులో ఉంచడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈరోజున 100 రోజులు జలధార -జలహారతి కార్యక్రమం చేపట్టి వాననీటి సంరక్షణ చర్యలు వేగవంతం చేసిందని తెలిపారు. జలమట్టాన్ని క్రమం తప్పకుండా పరిశీలించడం ద్వారా భవిషత్తు నీటినిర్వహణకు సమగ్ర ప్రణాళికలు రూపొందించవచ్చునని పేర్కొన్నారు. జిల్లాలో గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పిజియోమీటర్లను నిరంతరం పర్యవేక్షించాలని, సేకరించిన డేటా అనుగుణంగా భూగర్భజలాలు స్థాయిని పెంచుటకు చర్యలు చేపట్టాలని, ఇందుకు నిధులు కొరతలేదని స్పష్టం చేశారు. అలాగే ప్రజల్లో నీటి సంరక్షణపై అవగాహన పెంపొందించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.

## గురు కులంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర

- జల ధారజల హారతి పై ర్యాలీ
- పాల్గొన్న నగర పంచాయతీ కమిషనర్, ప్రిన్సిపల్ చంద్ర శారద




**ఏలేశ్వరం (మనసులో మాట) ఏప్రిల్ 18..** కాకినాడ జిల్లా ఏలేశ్వరం నగర పంచాయతీ లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర (ఎస్ ఏ ఎస్ ఏ ) కార్యక్రమం లో భాగంగా జల ధారా జల హారతి అనే అంశాన్ని శనివారం ఘనం గా నిర్వహించారు. ఏలేశ్వరం నగర పంచాయతీ కమిషనర్, కళాశాల ప్రిన్సిపల్ శారద సిబ్బందితో కలిసి చేపట్టిన ఈ కార్యక్రమం లో, పాఠశాల, కళాశాల, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పాఠశాల పరిసర ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించారు. నీటి సంరక్షణ మరియు పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులు, ప్రజలలో అవగాహన కల్పించారు. సేవ్ వాటర్ సేవ్ లైఫ్ అంటూ నినాదాలు చేపట్టారు .విద్యార్థులు, ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, విద్యార్థినిలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాలను పెంచి భావితరాలకు

# నీటికొరత లేకుండా సమిష్టిగా కృషిచేద్దాం

- జలధార-జలహారతి కార్యక్రమంలో ప్రజలు, రైతులు భాగస్వాములు కావాలి
- పార చేతబట్టి మట్టిపూడికను తీసి, మట్టితట్టలను స్వయంగా ఉపాధిహామీ శ్రామికులకు అందించి అందరికీ జోష్ నింపిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...



**ఏలూరు/దెందులూరు, ఏప్రియల్ 18 (మనసులో మాట)..** దెందులూరు మండలం గాలాయిగూడెం గ్రామంలో శనివారం జలధార-జలహారతి కార్యక్రమంలో భాగంగా రూ 4 లక్షలు 21 వేల రూపాయలు వ్యయంతో బాబు చెరువు నుండి వెంకయ్యపుంత వరకు ఒక కిలోమీటరు ఫీడర్ ఛానల్ తవ్వకాలు పనులను పరిశీలించి, పారచేతబట్టి మట్టిపూడికను తీసి, మట్టితట్టలను స్వయంగా ఉపాధిహామీ శ్రామికులకు అందజేస్తూ, సుమారు 90 నిమిషాలు జలధార - జలహారతి కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు, రైతులకు, ఉపాధి హామీ శ్రామికులకు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి జోష్ నింపారు. జాతీయ ఉపాధిహామీ శ్రామికులతో జిల్లా కలెక్టరు నమేకమయ్యి, రోజుకి రూ 307 రూపాయలు తగ్గకుండా పనిచేసుకోవాలని, సమస్యలు ఏమైనా ఉన్నాయా అని జిల్లా కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అందరితో కలిసి గ్రూపు ఫోటో దిగారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్రంలో భూగర్భజలాలను పెంచడం, నీటి భద్రతను బలోపేతం చేయడం మరియు ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జలధార-జలహారతి కార్యక్రమం అన్నారు. 100 రోజులు యాక్షన్ ప్లాన్ ద్వారా ఉపాధి హామీ నిధులను అనుసంధానిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో పైప్డ్ వాటర్ సప్లైపై దృష్టి సారిస్తుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా భూగర్భజలాలు మట్టాన్ని పెంచడం మరియు గ్రామాలలో పైపులు ద్వారా సురక్షిత తాగునీరు అందించడం ముఖ్య ఉద్దేశమని అన్నారు. యాక్షన్ ప్లాన్ అమలు, దీనిలో భాగంగా చెరువులు, చెక్‌డ్యాంలు మరమ్మతులు, వర్షపునీటి నిల్వలుపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. దీనికి ప్రజలు, రైతులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ పథకం నిధులతో ఈ కార్యక్రమాన్ని అనుసంధానించామని, దీనిని ఒక ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకువెళ్ళాలని అన్నారు. జలవనరులు సంరక్షణతో పాటు, గ్రామాల్లో తాగునీటి ఎద్దడిని నివారించడం దీని ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జలవనరులను పెంచి, భవిష్యత్తు తరాలకు నీటి భద్రత కల్పించాలన్నది ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. జిల్లాలో జలధార కార్యక్రమం కింద నీటిపరిరక్షణ పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తిచెయ్యాలని అన్నారు. మండల, గ్రామాలు వారీగా చెరువులలో నీటి నిల్వ సామర్థ్యం పెంచేందుకు ఫీడర్ చానెల్స్, చెరువులు చేపట్టవలసిన పనులు కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకుని, నిర్దేశించిన సమయంలోగా నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలన్నారు. పనులు నాణ్యతకు నాణ్యతా బృందాలతో తనిఖీలు నిర్వహించటం జరుగుతుందని, నాణ్యతలో లోపాలు గుర్తిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉపాధిహామీ శ్రామికులకు చల్లటి రక్షిత మంచినీటిని, భోజన సమయంలో నీడనిచ్చే పందిర్లు, అన్నిరకాలు మందులతో మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్స్ తో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చెయ్యాలని అన్నారు.

# హిందూ సమాజానికి ప్రకాష్ రాజ్ క్షమాపణ చెప్పాలి

### - గోకవరం విశ్వహిందూ పరిషత్ డిమాండ్



**గోకవరం (మనసులో మాట), ఏప్రిల్ 18 :** శ్రీరాముడి పై అనుచిత వ్యాఖ్యలు చేసి రామాయణానికి వక్రభాష్యాన్ని చెప్పిన సినీ నటుడు ప్రకాష్ రాజ్ భేషరతుగా హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని గోకవరం మండల విశ్వహిందూ పరిషత్తు డిమాండ్ చేసింది. శనివారం గోకవరం మెయిన్ రోడ్డు లోని ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ప్రకాష్ రాజ్ అనే ఉన్మాదికి మంచి బుద్ధి ప్రసాదించాలని ఆంజనేయ స్వామికి పూజలు చేశారు. మండల బిజెపి అధ్యక్షుడు ఇనకోటి బాపన్నదొర, విశ్వహిందూ పరిషత్తు రాజమండ్రి జిల్లా ప్రచార ప్రముఖ్ ఉంగరాల ఆది విష్ణు మాట్లాడుతూ సినీ నటుడు ప్రకాష్ రాజ్ మతిభ్రమించి మాట్లాడుతున్నాడని కోట్లాది ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీరామచంద్రుని పైన అనుచిత వ్యాఖ్యలు చేసి ఆదికావ్యమైన శ్రీరామాయణా నికి వక్ర భాష్యం చెప్పి కోట్లాది హిందువుల మనోభావాలను దెబ్బతీసిన ప్రకాష్ రాజ్ ప్రజల సమక్షంలో భే షరతుగా హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రకాష్ రాజ్ ఒక సమావేశంలో మాట్లాడుతూ రామలక్ష్మణులు ఉత్తరాదికి చెందిన వాళ్ళని, రావణుడు దక్షిణాదికి చెందిన గిరిజనుడని రామలక్ష్మణులు రావణుడి తోటలో పండ్లు దొంగతనముగా కోసుకుని తిన్నారని అందుకని సూర్పణక వెళ్లి అపరాధ రుసుము చెల్లించమందని దానికి నిరాకరించడం వలన రామ రావణ యుద్ధం జరిగిందని మాట్లాడిన ప్రకాష్ రాజ్ అనే ఉన్మాది నోటికి అన్నం తింటున్నాడా అశుద్ధం తింటున్నాడా అనే సందేహం ప్రజలకు కలుగుతుందన్నారు. రామాయణాన్ని గురించి మాట్లాడే అర్హత ప్రకాష్ రాజుకు ఉందా అని, ఏ ఆదర్శ పురుషుడు మర్యాదా పురుషోత్తముడు సత్యము ధర్మము అనే రెండు పాదములతో ఈ భూమిపైన నడయాడాడో, ఎవరి చరిత్ర మహా పాపాలన్నింటిని నశింప చేయగలిగిన శక్తివంతమైన కావ్యముగా అవతరించిందో, ఎవరి ఆదర్శ పాలన యుగయుగాలకు చిరస్థాయిగా నిలిచిపోయిందో, ఎవరి అనుగ్రహ భాషణము సమ్మోహన శక్తి లాగా ప్రజలను ప్రభావితం చేసిందో, ఎవరి గుణగణాలను శత్రువులు సైతం అనగా రాక్షసుడు అయిన మారీచుడు కూడా రామో విగ్రహవాన్ ధర్మః సాధుః సత్య పరాక్రమః అని కీర్తించారో, ఎవరి శౌర్య ప్రతాపాలను యుగయుగాలుగా కవులు తమ కావ్యాల్లో వర్ణిస్తూ ఉన్నారో అటువంటి మూర్తిభవించిన ధర్మ స్వరూపమైన శ్రీరామచంద్రమూర్తి యొక్క దివ్య చరిత్ర శ్రీ రామాయణాన్ని వక్రీకరించి కోట్లాది హిందువుల మనోభావాలను దెబ్బతీసినటువంటి సినీ నటుడు ప్రకాష్ రాజ్ కు ఈ రాష్ట్రంలో జీవించే హక్కు లేదని ఇటువంటి వాడిని దేశ బహిష్కరణ చేయాలని, సమాజంలో వర్గ వైషమ్యాలను సృష్టించే ఇటువంటి చీడపురుగుల పైన న్యాయస్థానాలు కూడా సుమోటోగా కేసులు వేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కార్యదర్శి కోనా వెంకట సురేష్, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ముప్పిడి నాగేశ్వరరావు, మండల బిజెపి కోశాధికారి ముమ్మిడివరపు రామకృష్ణ, ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు ముమ్మిడివరపు నారాయణ, తామర్ల రాంబాబు, కంబాల రమణ, బీసా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## హెల్మెట్ ధరించండి - ప్రాణాలు కాపాడుకోండి

**- సీఐ శ్రీనివాస్**

**పిఠాపురం,( మనసులో మాట) ఏప్రిల్ 18:** పట్టణంలోని ఉప్పాడ రోడ్ సెంటర్ వద్ద పోలీసులు హెల్మెట్ వినియోగంపై అవగాహన కార్యక్రమం శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఐ శ్రీనివాసు , ఎస్.ఐ మణికుమార్ లు మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ఐఎస్ఐ మార్క్ హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు. ప్రజల భద్రత కోసమే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## రాజ్యాంగాన్ని కాపాడండి ప్రజాస్వామ్యాన్ని రక్షించండి

**- సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ సదస్సు**



**పిఠాపురం, (మనసులో మాట) ఏప్రిల్ 18:** దేశంలో పెరుగుతున్న మత విద్వేషాలు, కుల వివక్షకు వ్యతిరేకంగా రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి బుగత బంగార్రాజు పిలుపునిచ్చారు. శనివారం పిఠాపురం లయన్స్ క్లబ్‌లో గొడుగు సత్యనారాయణ అధ్యక్షతన "రాజ్యాంగాన్ని కాపాడండి – ప్రజాస్వామ్యాన్ని రక్షించండి" అనే అంశంపై జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బంగార్రాజు, అజయ్ కుమార్ మాట్లాడుతూ.. మతం మారిన ఎస్సీల హోదాపై సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు బాధాకరమని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేయాలని డిమాండ్ చేశారు. దళిత క్రైస్తవులను ఎస్సీలుగానే కొనసాగించాలని తీర్మానించారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పార్లమెంటులో డిలిమిటేషన్ పేరుతో ఆధిపత్యానికి ప్రయత్నిస్తోందని, రాజ్యాంగ హక్కులను కాలరాస్తోందని దుయ్యబట్టారు. సంఘ్ పరివార్ దాడులకు వ్యతిరేకంగా వామపక్ష, ప్రజాస్వామిక శక్తులు ఐక్యంగా పోరాడాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పును పునఃపరిశీలించాలన్నారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కొనసాగించాలన్నారు. దాడులకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలను ఉధృతం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఏగుపాటి అర్జునరావు, కె. జనార్ధన్, ఎస్. అప్పలరాజు, పి.వీరావు, సాకా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురంలో అగ్నిమాపక అవగాహన సదస్సు



పిఠాపురం, (మనసులో మాట) ఏప్రిల్ 18: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా సీఐ రామకృష్ణరాజు ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని గ్యాస్ గోడౌన్లు, పెట్రోల్ బంకుల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణోపాయాలపై సిబ్బందికి, వాహనదారులకు అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌పీ బంక్ మేనేజర్ జయరామ్, అగ్నిమాపక సిబ్బంది హరిప్రసాద్, శ్రీనుబాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోనసీమ జిల్లా వ్యాప్తంగా హోటళ్లపై దాడులు



**అమలాపురం( మనసులోమాట) ఏప్రిల్ 18:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా పలు హోటళ్లపై శనివారం పౌరసరఫరాల అధికారులు దాడులు నిర్వహించారు. గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ల దుర్వినియోగంపై కఠిన చర్యలు గైకొనడం జరుగుతుందని జిల్లా పౌరసరఫ రాల అధికారి కడప ఉదయభాస్కర్ హెచ్చరిక జారీ చేశారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో భారీగా డొమెస్టిక్ (గృహ వినియోగ) గ్యాస్ సిలిండర్లు పట్టుబడ్డాయన్నారు ఈ దాడులకు సంబంధించిన వివరాలు తెలుపుతూ జిల్లాలోని వివిధ హోటళ్ల లో నిబంధనలకు విరుద్ధంగా వాడుతున్న 18 డొమెస్టిక్ సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకుని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 6–ఎ సెక్షన్ కింద 12 వ్యక్తులు సంస్థలపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.గృహ అవసరాల కోసం కేటాయించిన సబ్సిడీ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు మళ్లించడం చట్టరీత్యా నేరమన్నారు. గృహ వినియోగ సిలిండర్లను దుర్వినియోగం చేస్తూ పదేపదే నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని పిడి యాక్ట్ క్రింద కేసులు నమోదు చేస్తామన్నారు. గ్యాస్ అక్రమ రవాణా చేసే వారిపై అవసరమైతే పిడి యాక్ట్ ప్రయోగించడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. రీ–ఫిల్లింగ్ పై నిఘా ఉంచామని గ్యాస్‌ను ఒక సిలిండర్ నుండి మరొక సిలిండర్‌లోకి నింపి విక్రయించే ముఠాలపై ప్రత్యేక నిఘా ఉం చడం జరిగిందని. ఇటువంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. వాణిజ్య వినియోగ దారుల ను ఉద్దేశించి పలు సూచనలు చేస్తూ ప్రస్తుతం మార్కెట్ లో కమర్షియల్ గ్యాస్ సప్లైను 70 శాతానికి పెంచడం జరిగిందన్నారు .హోటళ్లకు మరియు ఇతర వాణిజ్య సంస్థలకు తగినంత గ్యాస్ సరఫరా అందుబాటులో ఉందన్నారు. ఎవరూ కూడా డొమెస్టిక్ సిలిండర్లను వాడే సాహసం చేయవద్దని, కేవలం కమర్షియల్ సిలిండర్లను మాత్రమే వినియోగించాలని డి.ఎస్.ఓ స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని డీఎస్ఓ ఉదయభాస్కర్ స్పష్టం చేశారు. ఈ దాడులలో ఏఎస్ఓ శరత్ పీఎంయు ప్రతినిధి వి చంద్రశేఖర్ రెడ్డి సి ఎస్ డి టి లు ఇస్మాయిల్ భారతి తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య లో జింబాబ్వే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**గండేపల్లి (మనసులో మాట) ఏప్రిల్ 19:** ఆదిత్య విశ్వవిద్యాలయం, సురంపాలెంలో చదువుతున్న జింబాబ్వే విద్యార్థులు తమ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఈ రోజు విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లిఇంటర్నేషనల్ అడ్మిషన్స్ డిపార్ట్‌మెంట్‌లి ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమానికి ప్రో వైస్ చాన్సలర్. డా. ఏ.రమేష్, ఇంటర్నేషనల్ రిలేషన్ డైరెక్టర్. పరంజీత్ సింగ్, సీనియర్ మేనేజర్ మొహమ్మద్ షమీమ్ జఫర్ సీనియర్ మేనేజర్ & స్టూడెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి కాంచనా అవెలా, మరియు మేనేజర్ శ్రీమతి సయ్యద్ ఘౌసియా సుల్తానాలి మార్గదర్శకత్వం అందించారు. ఈ వేడుకల ద్వారా జింబాబ్వే స్వాతంత్ర్య పోరాటం యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేసుకుంటూ, స్వేచ్ఛ కోసం చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. అలాగే విద్యార్థుల్లో జాతీయ గౌరవం, ఐక్యత మరియు సాంస్కృతిక విలువలను పెంపొందించే వేదికగా ఈ కార్యక్రమం నిలిచింది.

ఈ సందర్భంగా జింబాబ్వే విద్యార్థులు సంప్రదాయ సంగీతం, నృత్యాలు మరియు సాంస్కృతిక ప్రదర్శనలతో తమ సంపన్నమైన సంస్కృతిని ఆవిష్కరించారు. ఈ ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకుని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

కార్యక్రమం అనంతరం బాయ్స్ హాస్టల్ క్యాంటీన్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన లిజింబాబ్వే వంటకాల విందులి అందరినీ అలరించింది. విద్యార్థులు మరియు సిబ్బంది కలిసి ఆ భోజనాన్ని ఆస్వాదిస్తూ సాంస్కృతిక ఐక్యతను మరింత బలపరిచారు.

ఈ వేడుకలు ఆదిత్య విశ్వవిద్యాలయం అంతర్జాతీయ స్నేహభావాన్ని ప్రోత్సహిస్తూ, వివిధ దేశాల సంస్కృతులను గౌరవించే తన కట్టుబాటును ప్రతిబింబించాయి.

# ప్రాణాపాయ స్థితిలో ఉన్న చిన్నారికి చేయూతగా తక్షణ సహాయం



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 18..** మానవత్వమే మతం కావాలని చాటుతూ తూర్పుగోదావరి జిల్లా చేయూత టీం ఒక పసిప్రాణాన్ని కాపాడేందుకు ముందు కొచ్చారని చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మొండి రవికుమార్ తెలిపారు. రాజమహేంద్రవరం లోని సిద్ధార్థ చిల్డ్రన్ హాస్పిటల్‌లో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్న ఒక పసిపాప పరిస్థితిని తెలుసుకున్న చేయూత వెంటనే స్పందించిందని తక్షణమే సహాయం చేయాల్సిందిగా తూర్పుగోదావరి జిల్లా చేయూత టీంకు

సూచించినట్లు మరియు పరిస్థితులను స్వయంగా చేయూత జిల్లా టీం సభ్యులు ఆసుపత్రిని సందర్శించి, పాప ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారని తెలిపారు. పాప వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ సాయంగా పదివేల రూపాయల నగదును పాప తల్లిదండ్రులకు అందజేశారు. కష్టకాలంలో తమను ఆదుకున్న చేయూత సంస్థకు పాప తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా చేయూత కమిటీ గౌరవ అధ్యక్షులు విశ్రాంతి ఉప కార్య. నిర్వహణ అధికారి నాగేశ్వరరావు , అధ్యక్షురాలు సాక అనిత , సెక్రటరీ గౌరీనాథ్,ఉపాధ్యక్షులు బంగార్రాజు, అక్రమ్, కరీం మరియు వెంకటేష్ తదితరులు పాల్గొని చిన్నారి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ముఖ్య ఉద్దేశమని డాక్టర్ రవి కుమార్ అన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రతినిత్యం అనేక సేవా కార్యక్రమాలను తమ కమిటీ సభ్యులు నిర్వహిస్తూ ఉన్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశయాలకు అనుగుణంగా పి ఫోర్ కార్యక్రమాన్ని అమలు చేయడంలో చేయూత స్వచ్ఛంద సేవ సంస్థ తన బాధ్యతను నెరవేరుస్తూ అనేకమందిని దత్తత తీసుకొని కాకినాడలో విద్య మరియు పోషణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్ ప్రస్తావించారు. ఇంతటి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడానికి తన సహచర మిత్రులు ,కమిటీ సభ్యులు మరియు దాతల సహకారమే ఎందుకు ప్రధాన కారణం అని గుర్తు చేసుకున్నారు.